CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 28 పేజీలు : 8+8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ బుధవారం 10 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 28 PAGES : 8+8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD WED 10 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# 83 పేజీలతో తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

## క్యూర్, ప్యూర్,రేర్ జోన్లుగా తెలంగాణ

- విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో విజన్ డాక్యుమెంట్
- 10 కీలక ప్రణాళికలతో డాక్యుమెంట్



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలంగాణ విజన్ 2047' డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025' ముగింపు సందర్భంగా 83 పేజీలతో కూడిన ఈ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఈ డాక్యుమెంట్‌ను రూపొందించారు. 'తెలంగాణ మీన్స్ బిజినెస్' పేరుతో ఈ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. 10 కీలక ప్రణాళికలతో ఈ డాక్యుమెంట్‌ను సిద్ధం చేశారు.సదస్సు ముగింపు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విజన్ డాక్యుమెంట్ కోసం ఆన్‌లైన్ ద్వారా సూచనలు, సలహాలు వచ్చాయని అన్నారు. ఆర్థిక నిపుణుల సూచనలు తీసుకున్నట్లు చెప్పారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటుకు 4 లక్షల మంది ప్రజలు ఆన్‌లైన్‌లో సూచనలు, సలహాలు ఇచ్చారని వెల్లడించారు.నిపుణులు ఎంతోమంది ఈ విజన్ డాక్యుమెంట్‌లో భాగస్వాములు అయ్యారని తెలిపారు. 2047 నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతుందని, అప్పటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 83 పేజీలతో విజన్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు.తాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో కలిసి పెరిగానని, వారి సమస్యలు తనకు తెలుసని అన్నారు. పేదరికం నిర్మూలన, పేద ప్రజల అభివ ృద్ధి తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. చైనా, జపాన్, కొరియా దేశాలను రోల్ మోడల్‌గా తీసుకున్నట్లు తెలిపారు. పేదలు, రైతులు, వ్యాపారులు, యువతకు అభివ ృద్ధి ఫలాలు దక్కేలా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని అన్నారు.

### తెలంగాణలో రూ. 5 లక్షల 75 వేల కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో రాష్ట్రానికి రికార్డ్ స్థాయి పెట్టుబడులు వచ్చాయి. రెండు రోజుల్లో దేశ,విదేశాలకు చెందిన ప్రముఖ కంపెనీల నుంచి మొత్తం రూ. 5 లక్షల 75 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అత్యధికంగా విద్యుత్ రంగంలో రూ. 3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. హైదరాబాద్ లో గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కూడా భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చారు పారిశ్రామిక

వివరాలు 2లో..

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో 3,000 డ్రోన్‌లతో షో.. గిన్నిస్ రికార్డు

- ముగింపు వేడుకలో ఆకట్టుకున్న డ్రోన్ షో
- తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను వివరించే థీమ్‌లతో డ్రోన్ షో
- అబుదాబిలో 2,131 డ్రోన్‌లతో ప్రదర్శన.. అధిగమించిన తెలంగాణ రైజింగ్ డ్రోన్ షో







హైదరాబాద్ పెన్ పవర్:'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'లో భారీ డ్రోన్ షో గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఈ సదస్సు ముగింపు వేడుకలో ఏర్పాటు చేసిన డ్రోన్ షో చూపరులందరినీ విశేషంగా ఆకట్టుకుంది. తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాలను వివరిస్తూ ప్రత్యేక థీమ్‌లతో ఈ డ్రోన్ షోను రూపొందించారు.గిన్నిస్ బుక్ రికార్డును నమోదు చేసేలా మొత్తం 3 వేల డ్రోన్‌లతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు.

వివరాలు 2లో..



## మన అభివృద్ధి మనమే నిర్దేశించుకోవాలి..

### బయటి శక్తుల ఒత్తిడికి లొంగొద్దు: గౌతమ్ అదానీ

- భారత్ తన అభివృద్ధి మార్గాన్ని తానే ఎంచుకోవాలన్న అదానీ
- బయటి శక్తుల ఒత్తిళ్లను గట్టిగా ప్రతిఘటించాలని పిలుపు
- ఆర్థిక, వనరుల సార్వభౌమత్వమే రెండో స్వాతంత్ర్య సంగ్రామమని వెల్లడి
- పశ్చిమ దేశాల 'కథన వలసవాదం'పై అదానీ విమర్శలు
- ఐఐటీ ధన్‌బాద్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఎక్సలెన్స్ సెంటర్ ప్రకటన

వివరాలు 2లో..



## సోనియా గాంధీకి కోర్టు నోటీసులు

- పౌరసత్వం పొందకముందే ఓటర్ జాబితాలో సోనియా పేరు
- తప్పుడు పత్రాలతో ఓటుహక్కు పొందారని ఆరోపణ
- వివరణ ఇవ్వాలంటూ సోనియాకు ఢిల్లీ కోర్టు ఆదేశం

హైదరాబాద్ పెన్ పవర్:భారత పౌరసత్వం రాకముందే కాంగ్రెస్ పార్టీ మాజీ చీఫ్ సోనియా గాంధీ ఓటు హక్కు పొందారన్న వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సోనియా గాంధీకి ఢిల్లీలోని

వివరాలు 2లో..

## చిరంజీవి, జెనీలియా సహా సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రి సమావేశం
- భేటీలో పాల్గొన్న చిరంజీవి, జెనీలియా, అమల, అల్లు అరవింద్, దిల్ రాజు
- స్క్రిప్ట్‌తో వచ్చి సినిమాలు పూర్తి చేసుకుని వెళ్లాలని వ్యాఖ్య



హైదరాబాద్ పెన్ పవర్:'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025' లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినీ ప్రముఖులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సినీ ప్రముఖులు చిరంజీవి, జెనీలియా, అమల, ప్రముఖ

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి లక్ష్యాలు విన్నాక ఛైర్మన్ పదవిని తిరస్కరించలేకపోయా

- స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలని రేవంత్ రెడ్డి కోరితే మొదట కుదరదని చెప్పానని వెల్లడి
- ఆయన విజన్ విన్నాక విజ్ఞప్తిని తిరస్కరించలేకపోయానన్న ఆనంద్ మహీంద్రా
- తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ ప్రజలు కేంద్రంగా రూపొందించారన్న మహీంద్రా



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యాలు, విజన్‌ను విన్న తర్వాత స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలనే ఆయన విజ్ఞప్తిని తిరస్కరించలేకపోయానని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అన్నారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'లో అన్ని సెషన్లు ముగిశాయి. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్‌ను

వివరాలు 2లో..



## భారత బియ్యంపై ట్రంప్ సుంకాల వార్నింగ్..

### భారం అమెరికన్లకే అంటున్న ఎగుమతిదారులు!

- ఇప్పటికే దిగుమతి బియ్యంపై 40 శాతం సుంకం విధిస్తున్న అమెరికా
- అయినా తగ్గని బియ్యం ఎగుమతులు
- పెరిగిన సుంకాలను వినియోగదారులపై వేస్తున్న అక్కడి రిటైలర్లు

వివరాలు 2లో..

## ఇండిగోపై కఠిన చర్యలు తప్పవు...

### నిబంధనలు పాటించని ఏ సంస్థను ఉపేక్షించేది లేదు



- ఇండిగో వైఫల్యాలపై కేంద్రం కఠిన వైఖరి
- ప్రణాళికా లోపాలను ఉపేక్షించేది లేదన్న మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఇప్పటికే ప్రయాణికులకు రూ.750 కోట్లకు పైగా రిఫండ్
- రోజువారీ సర్వీసుల్లో 5 శాతం కోత విధించిన డీజీసీఏ
- మంత్రి ప్రకటన తర్వాత సభ నుంచి విపక్షాల వాకౌట్

హైదరాబాద్ పెన్ పవర్:దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని, అయితే ప్రణాళికా

వివరాలు 2లో..

## ఈసీని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

- ఈసీని బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్న రాహుల్
- ఓట్ల చోరీపై ఆధారాలు ఇచ్చినా ఈసీ స్పందించలేదని ఆరోపణ
- ఓటర్ల జాబితాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని విమర్శ
- దేశంలోని వ్యవస్థలను ఆర్‌ఎస్‌ఎస్ కబ్జా చేస్తోందని వ్యాఖ్య



హైదరాబాద్ పెన్ పవర్:ఎన్నికల కమిషన్ (ఈసీ)ను అడ్డం పెట్టుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ఈసీ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారని, పక్షపాతంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) తప్పు చేసినా శిక్ష పడకుండా

వివరాలు 2లో..

## అనిల్ అంబానీ కుమారుడిపై సీబీఐ కేసు

- అనిల్ అంబానీ కుమారుడు జై అన్మోల్‌పై సీబీఐ కేసు
- రూ.228 కోట్ల బ్యాంకింగ్ మోసానికి సంబంధించిన వ్యవహారం
- యూనియన్ బ్యాంక్‌ను మోసం చేసిన కేసులో జై అన్మోల్ అంబానీ



హైదరాబాద్ పెన్ పవర్: ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అం బానీ కుమారుడు జై అన్మోల్ అనిల్ అంబానీపై సీబీఐ క్రిమినల్ కేసు నమోదు చేసింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు సంబంధించిన బ్యాంకింగ్ మోసం కేసులో ఆయనపై ఈ చర్యలు తీసుకున్నారు. అనిల్ అంబానీ కుమారుడిపై క్రిమినల్ కేసు నమోదు కావడం ఇదే మొదటిసారి. యూనియన్ బ్యాంక్

వివరాలు 2లో..

## టార్గెట్ బీఆర్ఎస్.. కవిత అటాక్!

### అధికారం కోల్పోయాక దీక్షా దివస్ లు.. విజయ్ దివస్ లు అంటూ ట్వీట్.. !

- నిన్న బీటీ బ్యాచే మిగిలిందని విమర్శలు
- మాజీ మంత్రి మల్లారెడ్డి కబ్జాల బాగోతంపై ఫైర్
- కారు పార్టీ లక్ష్యంగా విమర్శలు చేస్తున్న ఎమ్మెల్సీ




హైదరాబాద్ పెన్ పవర్: ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పై బాణం ఎక్కు పెట్టారు. కారు పార్టీ టార్గెట్ గా విమర్శలు చేస్తున్నారు. హరీశ్ రావు టార్గెట్ గా విమర్శలు

వివరాలు 2లో..



## తెలంగాణను మళ్లీ ఆంధ్రోళ్ల చేతిలో పెట్టే కుట్ర జరుగుతోంది

- కేసీఆర్ సాధించిన తెలంగాణ దోపిడీ దొంగల పాలైందన్న వేముల
- రాష్ట్రంలో రాక్షసుల, రాబందుల పాలన కొనసాగుతోందని మండిపాటు
- వేల కోట్ల విలువైన భూములు అమ్మడమే సీఎం పని అని ఆరోపణ

హైదరాబాద్ పెన్ పవర్:కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన డిసెంబర్ 9 ప్రకటన తెలంగాణ ఉద్యమాన్ని చారిత్రక మలుపు తిప్పిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే

వివరాలు 2లో..




## ప్రజాధనం ఎక్కడ ఖర్చవుతోంది? పారదర్శకత కోసం దాఖలైన కీలక పిల్

దేశ ప్రజల సొమ్ముతో నడిచే ప్రభుత్వ వ్యవస్థలో ప్రతి రూపాయి ఎక్కడ ఖర్చవుతోంది? ఏ పథకాలకు ఎంత నిధులు కేటాయిస్తున్నారు? ఆ నిధులు వాస్తవంగా ఎలా వినియోగిస్తున్నారు? ం ఇవన్నీ తెలుసుకోవడం ప్రజల హక్కు. కానీ ఇప్పటికీ ఈ పూర్తిస్థాయి సమాచారానికి సాధారణ పౌరుడు సమాచార హక్కు చట్టం (%=ు×%) ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది.ప్రజాస్వామ్యంలో ప్రజాధనం వినియోగం స్వయంగా, స్పష్టంగా, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండాల్సిన నిబంధనను ప్రభుత్వం ఇప్పటికీ పరిపూర్ణంగా అమలు చేయలేదు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ ఖర్చులపై సంపూర్ణ పారదర్శకతను తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఒక కీలక పిల్ దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

**పారదర్శకతే ప్రజాస్వామ్యానికి పునాది**

పథకానికి ఎంత కేటాయించింది? ఆ పథకం కోసం విడుదల చేసిన నిధులు వాస్తవంగా ఎలా వినియోగించబడ్డాయి? ఖర్చుల వివరాలు, టెండర్లు, బిల్లులు, పేమెంట్లు ం ఇవన్నీ ప్రజలకు అందుబాటులో ఉంటే అవినీతి, దుర్వినియోగం, అక్రమ లావాదేవీలు గణనీయంగా తగ్గిపోతాయనేది అనుభవం చెబుతోంది.

అయితే ఈ వివరాలు ప్రజాస్వామ్య దేశంలో పౌరుడు అడిగినప్పుడే ఇవ్వడం కాదుబీ ప్రజలకు ముందుగానే స్వచ్ఛందంగా ఉంచాల్సింది. డిజిటల్ ఇండియా యుగంలో ప్రభుత్వ ఖర్చులన్నీ ఆన్‌లైన్‌లో ఉంచడం అసాధ్యం కాదు ం నిబద్ధత ఉండాలి.

**సుప్రీంకోర్టులో దాఖలైన పిల్**

ఈ నేపథ్యంలో, 14%-10-%2025 న భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద హైదరాబాద్ కు చెందిన అందే రఘు ప్రజాప్రయోజనల వ్యాజ్యం క్రింద (పిల్) సుప్రీం కోర్టులో దాఖలు చేశారు.

**ఈ పిల్ ప్రధానంగా కోరిందేమిటంటే**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే ప్రతి రూపాయి నిధి వివరాలు

పథకాల వారీగా నిధుల కేటాయింపు

**ఖర్చుల పూర్తి లెక్కలు**

బిల్లులు, ఆర్డర్లు, టెండర్లు, అమలు పురోగతి

గ్రాంట్లు, సబ్సిడీలు, పెండింగ్ బకాయిలు

ఇవన్నీ ప్రజలు ఆర్ టి ఐ దాఖలు చేయకుండా స్వతహాగా ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉంచాలి అనే కోర్ డిమాండ్.ఇది ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఒక అంశానికి సంబంధించిన పిల్ కావడంతో త్వరలో విచారణకు రానుంది. ఈ కేసు తీర్పు దేశవ్యాప్తంగా పారదర్శకతను కొత్త దిశగా మలిచే అవకాశం ఉంది.

**ప్రజలకు ప్రత్యక్ష లాభం**

ఈ విధానం అమలులోకి వస్తేప్రభుత్వ-ప్రజల మధ్య నమ్మకం పెరుగుతుంది అవినీతి అవకాశాలు తగ్గుతాయి పథకాల నిజమైన ప్రభావాన్ని పౌరులు అంచనా వేయగలరు నిధుల దుర్వినియోగం వెలుగులోకి వస్తుందినిజమైన సమాచారంతో ప్రజల పాలనా భాగస్వామ్యం పెరుగుతుంది అంటే, ఇది కేవలం ఒక న్యాయపోరాటం మాత్రమే కాదు ం ప్రజాస్వామ్యాన్ని బలపరిచే ఒక దీర్ఘకాలిక మార్పు. దేశం ఎదగాలంటే పారదర్శక పాలన తప్పనిసరి భారతదేశం ఒక డిజిటల్ శక్తిగా ఎదుగుతున్న ఈ సమయంలో, ప్రజాధనం ఖర్చుపై పూర్తి పారదర్శకత కల్పించడం ఏ ప్రభుత్వం తప్పించుకోలేని బాధ్యత. ప్రజల డబ్బు ప్రజలకే చూపించాలి. పారదర్శకతే మంచి పాలనకు మొదటి అంచె.సుప్రీం కోర్టులో దాఖలైన ఈ పిల్ ప్రజాధనం వినియోగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందా? లేదా.. అన్నది ఇప్పుడు!దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

## సోనియా గాంధీకి కోర్టు నోటీసులు

- మొదటి పేజి తరువాయి

రౌస్ అవెన్యూ సెషన్స్ కోర్టు నోటీసులు జారీ చేసింది. సోనియా గాంధీకి ఓటు హక్కు విషయంలో దాఖలైన పిటిషన్ విచారణకు స్వీకరించిన కోర్టు.. వివరణ ఇవ్వాలంటూ తాజాగా సోనియాను ఆదేశించింది.భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే సోనియా గాంధీ ఓటరుగా నమోదు చేసుకున్నారని పిటిషనర్ ఆరోపించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించారు. దీంతో తాజాగా సోనియా గాంధీతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన కోర్టు.. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే నెల 6కు వాయిదా వేసింది.

**ఏమిటీ వివాదం..**

ఇటలీ పౌరురాలైన సోనియా గాంధీ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీతో వివాహం తర్వాత భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. 1983 ఏప్రిల్ 30న ఆమె భారత పౌరసత్వాన్ని పొందారు. అంతకుముందే.. అంటే 1980 నాటికే ఢిల్లీ ఓటరు జాబితాలో సోనియా గాంధీ పేరు ఉందని పిటిషనర్, బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. భారత పౌరసత్వం పొందకముందే ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ఎన్నికల చట్టాల ఉల్లంఘనేనని విమర్శిస్తున్నారు.

ఓటు హక్కు కోసం సోనియా గాంధీ నకిలీ పత్రాలు సమర్పించి ఉండొచ్చని ఆరోపణలు వినిపిస్తున్నాయి. 1980లో సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చిన తర్వాత తిరిగి 1982లో తొలగించారని, ఆపై 1983 జనవరిలో తిరిగి ఓటరు జాబితాలో చేర్చారని పిటిషనర్ ఆరోపించారు.

## ఇండిగోపై కఠిన చర్యలు తప్పవు...

- మొదటి పేజి తరువాయి

లోపాల కారణంగా ప్రయాణికులకు కలిగించిన తీవ్ర ఇబ్బందులకు సంస్థను బాధ్యుల్ని చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ, నిబంధనలు పాటించని ఏ ఎయిర్‌లైన్స్ సంస్థను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ సంక్షోభం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఇండిగోకు షోకాజ్ నోటీసులు జారీ చేసిందని, దీనిపై సమగ్ర విచారణ జరుగుతోందని మంత్రి తెలిపారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు ఇండిగో తన రోజువారీ సర్వీసుల్లో 5 శాతం కోత విధించాలని డీజీసీఏ ఆదేశించింది. షెడ్యూళ్లను సమర్థంగా నిర్వహించడంలో ఇండిగో విఫలమైందని డీజీసీఏ తన ఉత్తర్వుల్లో పేర్కొంది.ఇప్పటికే ప్రయాణికులకు రూ.750 కోట్లకు పైగా రిఫండ్ చేసినట్లు ఇండిగో తెలిపిందని రామ్మోహన్ నాయుడు సభకు వివరించారు. ఈ నెల 5 నుంచి 15 వరకు రద్దయిన విమానాల రిఫండ్లు, బ్యాగేజీ సమస్యలు మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రయాణికులను ఆదుకోవడానికి విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధించిందని, ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా రీబుకింగ్‌లు చేశారని తెలిపారు. పైలట్లు, సిబ్బంది రోస్టరింగ్ నిబంధనల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

మంత్రి ప్రకటన అనంతరం కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. దేశంలో పటిష్ఠమైన, ప్రయాణికులే ప్రథమ ప్రాధాన్యతగా ఉండే విమానయాన రంగాన్ని నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

# తెలంగాణలో రూ. 5 లక్షల 75 వేల కోట్ల పెట్టుబడులు

- మొదటి పేజి తరువాయి

వేత్తలు. రెండో రోజు 2 లక్షల 96 వేల 995 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నాయి పలు జాతీయ ,అంతర్జాతీయ కంపెనీలు. మొదటి రోజు 2 లక్షల 43 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగిన సంగతి తెలిసిందే. మొత్తం రెండు రోజుల్లో 5 లక్షల 75 వేల కోట్ల పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదిరింది. దీంతో లక్షలాది ఉద్యోగాలు రానున్నాయి.

**రెండో రోజు ఒప్పందాలు**

ఫెర్టిస్ ఇండియా 2 వేల కోట్ల పెట్టుబడులు

ఫుడ్ అండ్ బేవరేజస్ద

యూనిట్ విస్తరణకు కేజేఎస్ ఒప్పందం

జేఎస్ కే 9 వే లకోట్ల పెట్టుబడులకు ఒప్పందం

ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్ కు ఆర్సీపీఎల్ ఒప్పందం

ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు కైన్స్ టెక్నాలజీ ఒప్పందం

భారత్ బయోటిక్ రూ. 1000 కోట్ల పెట్టబడులు

గోద్రేజ్ రూ. 150 కోట్ల పెట్టుబడులు

ఏఐ రెడీ డేటా పార్క్ రూ. 70 వేల కోట్ల పెట్టుబడులు

అరబిందో రూ. 2 వేల కోట్ల పెట్టుబడులు

కేజేఎస్ ఇండియా రూ. 650 కోట్లు

హెటిరో గ్రూప్ 1800 కోట్లు

రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 1500 కోట్లు

## మన అభివృద్ధి మనమే నిర్దేశించుకోవాలి..

భారత్ తన అభివృద్ధి మార్గాన్ని తానే నిర్దేశించుకోవాలని, బయటి శక్తుల నుంచి వచ్చే ఒత్తిళ్లను గట్టిగా ప్రతిఘటించాలని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఆర్థిక, వనరుల సార్వభౌమత్వం కోసం చేసే పోరాటాన్ని ఆయన 'రెండో స్వాతంత్ర్య సంగ్రామం'గా అభివర్ణించారు. ఇవాళ ఐఐటీ (ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్) ధన్‌బాద్ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.21వ శతాబ్దంలో ఒక దేశ సార్వభౌమత్వం దాని సహజ వనరులు, ఇంధన వ్యవస్థలపై ఆధారపడి ఉంటుందని అదానీ స్పష్టం చేశారు. "మన కాళ్ల కింద ఉన్న వనరులను, మన ఎదుగుదలకు ఇంధనమైన శక్తిని మనం నియంత్రించాలి" అని ఆయన పిలుపునిచ్చారు. చారిత్రకంగా కర్బన ఉద్గారాలకు కారణమైన దేశాలే ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాధాన్యతలను నిర్దేశించే ప్రయత్నం చేస్తున్నాయని, దీన్నే 'కథన వలసవాదం' అని ఆయన విమర్శించారు. మన అభివృద్ధి ప్రయాణాన్ని మనం నియంత్రించకపోతే, మన ఆకాంక్షలను అణచివేస్తారని హెచ్చరించారు.ప్రపంచ గణాంకాలను ఉటంకిస్తూ, భారత్ నిర్దేశిత గడువు కంటే ముందే 50 శాతం శిలాజయేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించిందని, అయినా తలసరి ఉద్గారాల్లో ప్రపంచంలోనే అత్యంత తక్కువ స్థాయిలో ఉందని గుర్తుచేశారు. తలసరి కొలమానాలు, చారిత్రక బాధ్యతలను పరిగణనలోకి తీసుకోకుండా భారత్ పనితీరును తక్కువ చేసే ప్రయత్నాలు పక్షపాతంతో కూడిన అంతర్జాతీయ ఈఎస్‌జీ ఫ్రేమ్‌వర్క్‌లను ప్రతిబింబిస్తాయని అన్నారు.

మైనింగ్‌ను పాత ఆర్థిక వ్యవస్థ అని కొందరు అనొచ్చని, కానీ అది లేకుండా కొత్త ఆర్థిక వ్యవస్థ లేదని అదానీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐఐటీ ధన్‌బాద్ విద్యార్థుల కోసం రెండు కీలక కార్యక్రమాలను ప్రకటించారు. ఏటా 50 మందికి ప్రీ-ప్లేస్‌మెంట్ అవకాశాలతో కూడిన పెయిడ్ ఇంటర్న్‌షిప్‌లు, టెక్స్‌మిన్‌తో కలిసి మెటావర్స్ ల్యాబ్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి అత్యాధునిక సౌకర్యాలతో 'అదానీ 3ఎస్ మైనింగ్ ఎక్సలెన్స్ సెంటర్' ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భయపడకుండా కలలు కనాలని, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు.

# టార్గెట్ బీఆర్ఎస్.. కవిత అటాక్!

- మొదటి పేజి తరువాయి

చేయడం ప్రారంభించిన కవిత కేటీఆర్ ను కూడా విమర్శిస్తుండటం గమనార్హం. నిన్న మేడ్చల్ జిల్లాలో పర్యటించిన కవిత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం క ృషా?రావుతో పాటు మాజీ మంత్రి మల్లారెడ్డిపైనే తనదైన శైలిలో అటాక్ చేశారు. మల్లారెడ్డి కబ్జాల బాగోతాన్ని మరోమారు చదివేశారు. పాలమ్మిన..పూలమ్మిన అంటూ భారీగా భూకబ్జాలకు పాల్పడ్డారంటూ విమర్శలు చేశారు. కుతుబ్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందన అవినీతి, కబ్జాల బాగోతాన్ని కడిగి పారేశారు. కుత్బుల్లాపూర్ కాదు కబ్జాలాపూర్ అంటూ సెటైర్ వేశారు. ఉద్యమకారుడు శంభీపూర్ రాజుకు పదవి దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరడగుల బుల్లెట్ హరీష్ రావు మేడ్చల్ జిల్లాలో కనీసం ఒక హాస్పిటల్ కట్టించలేదని ఫైర్ అయ్యారు. పనిలో పనిగా కేటీఆర్ పైనే అదే స్థాయిలో విమర్శలు చేశారు. డిప్యాక్టో సీఎం కేటీఆర్ అంటూ కామెంట్ చేశారు...

**ఇవాళ విజయ్ దివస్ పై ట్వీట్..**

కవిత విమర్శల ధాటి ఆగలేదు. ఇవాళ ట్విట్టర్ వేదికగా అధికారం కోల్పోయాక దీక్షా దివస్ లు, విజయ్ దివస్ లు.. ఇది ఉద్యమాల గడ్డ.. ప్రజలు అన్నీ గమనిస్తూ ఉన్నారు.. అంటూ చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. ఇవాళ ఉదయం డిసెంబర్ 9 లేకుంటే జూన్ 2 లేదంటూ తెలంగాణ ఏర్పాటుపై మాజీ మంత్రి, కవిత సోదరుడు కేటీఆర్ ట్వీట్ చేశారు. డిసెంబర్ 9ని విజయ్ దివస్ గా పేర్కొన్నారు. నవంబర్ 29ని దీక్షా దివస్ గా బీఆర్ఎస్ ఉత్సవాలు నిర్వహించింది. ఈ రెండు పరిణామాలపై కవిత చేసిన ట్వీట్ హాట్ టాపిక్ గా మారింది. ఇవాళ విజయ్ దివస్ గా పేర్కొంటూ ట్వీట్ చేసిన కేటీఆర్ దుబాయ్ వెళ్లడం గమనార్హం. దీనిపై కారు పార్టీ ఎక్కడా కార్యక్రమాలు నిర్వహించలేదు.

## భారత బియ్యంపై ట్రంప్ సుంకాల వార్నింగ్..

భారత్‌తో సహా పలు దేశాల నుంచి దిగుమతి అయ్యే బియ్యంపై అదనపు సుంకాలు విధించవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలు కలకలం రేపుతున్నాయి. అయితే, ఈ హెచ్చరికల వల్ల భారత బియ్యం ఎగుమతులపై, ముఖ్యంగా బాస్మతిపై పెద్దగా ప్రభావం ఉండదని, అంతిమంగా ఈ భారం అమెరికా వినియోగదారులపైనే పడుతుందని భారత బియ్యం ఎగుమతిదారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ట్రంప్ తన ప్రకటనలో భారత్‌తో పాటు వియత్నాం, థాయ్‌లాండ్ పేర్లను కూడా ప్రస్తావించారని, ఆ దేశాలు కేవలం నాన్-బాస్మతి బియ్యాన్ని మాత్రమే అమెరికాకు ఎగుమతి చేస్తాయని ఆల్ ఇండియా రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అజయ్ భల్లోటియా గుర్తుచేశారు. దీనివల్ల ట్రంప్ ప్రధానంగా నాన్-బాస్మతి బియ్యం గురించే మాట్లాడుతున్నట్లు స్పష్టమవుతోందని ఆయన విశ్లేషించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు భారత్ నుంచి సుమారు 2.74 లక్షల టన్నుల బాస్మతి బియ్యం ఎగుమతి కాగా, నాన్-బాస్మతి బియ్యం ఎగుమతులు కేవలం 61 వేల టన్నులు మాత్రమే ఉన్నాయి.

ఇప్పటికే భారత బియ్యంపై అమెరికాలో 40 శాతం వరకు సుంకం ఉందని, అయినా ఎగుమతులు తగ్గలేదని ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ (%×=జుఖీ%) తెలిపింది. పెరిగిన సుంకాల భారాన్ని ఎగుమతిదారులు కాకుండా అక్కడి రిటైలర్లు వినియోగదారులకు బదిలీ చేస్తున్నారని పేర్కొంది. భారత బాస్మతి బియ్యానికి ఉండే ప్రత్యేకమైన సువాసన, రుచి, పొడవు వంటి లక్షణాలు అమెరికాలో పండే బియ్యానికి ఉండవని, దానికి ప్రత్యామ్నాయం లేదని ఫెడరేషన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా బిర్యానీ వంటి వంటకాలకు బాస్మతి తప్పనిసరి అని, అందుకే ధర పెరిగినా డిమాండ్ తగ్గదని వివరించింది.భారత బియ్యం ఎగుమతి పరిశ్రమ కేవలం అమెరికాపైనే ఆధారపడలేదని, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు విస్తరించి ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వం, ఎగుమతిదారులు కలిసి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, కాబట్టి ట్రంప్ నిర్ణయం వల్ల భారత పరిశ్రమకు పెద్దగా నష్టం వాటిల్లకపోవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు.

## చిరంజీవి, జెనీలియా సహా సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- మొదటి పేజి తరువాయి

నిర్మాతలు అల్లు అరవింద్, సురేశ్ బాబు, దిల్ రాజు, పలువురు తెలుగు, హిందీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సెషన్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా పాల్గొన్నారు.ఈ సందరరేగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. స్క్రిప్ట్‌తో వచ్చి సినిమాలు పూర్తి చేసుకొని వెళ్లండి అని వారికి సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోల ఏర్పాటుకు సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో సినిమా ఇండస్ట్రీ అభివ ృద్ధికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. 24 క్రాఫ్ట్‌లో సినిమా పరిశ్రమ అవకాశాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని సినీ ప్రముఖులకు ముఖ్యమంత్రి సూచించారు. కాగా, అంతకుముందు సినీ నటుడు చిరంజీవి ఆయనను కలిశారు.

## ఈసీని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

చట్టాలను మార్చారని రాహుల్ విమర్శించారు. ఓట్ల దొంగతనంపై తాము ఎన్నో ఆధారాలు సమర్పించినా ఈసీ నుంచి కనీస స్పందన కరువైందని మండిపడ్డారు. బీజేపీకి అనుకూలంగానే ఎన్నికల షెడ్యూళ్లను ప్రకటిస్తున్నారని, పోలింగ్ ముగిసిన 45 రోజుల తర్వాత సీసీటీవీ ఫుటేజీని ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. హర్యానా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన ఒక మోడల్‌కు 23 ఓట్లు ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఓటర్ల జాబితాలను ఎలా తారుమారు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి రాహుల్ గాంధీ మూడు కీలక ప్రశ్నలు సంధించారు.

1. సీఈసీ స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా?
2. ఎస్ఐఆర్ ప్రక్రియలపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో, ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
3. ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా?... అని ప్రశ్నించారు.

## తెలంగాణను మళ్లీ ఆంధ్రోళ్ల చేతిలో పెట్టే కుట్ర జరుగుతోంది

- మొదటి పేజి తరువాయి

వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ కీలకమైన రోజున ఆయన అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కష్టపడి సాధించుకున్న తెలంగాణ నేడు దోపిడీ దొంగల పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మే పనిలో నిమగ్నమయ్యారని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ అభివృద్ధి చేసిన తెలంగాణను మళ్లీ ఆంధ్ర నాయకుల చేతుల్లో పెట్టేందుకు కుట్ర జరుగుతోందని, ప్రజలు ఈ కుట్రలను గమనించి కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా భీమగల్ పట్టణంలో జరిగిన 'విజయ్ దివస్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో అనేక పోరాటాల తర్వాత తెలంగాణ సాకారమైందని, ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ.. 'కేసీఆర్ కడుపులో పెట్టుకుని కాపాడుకున్న తెలంగాణను 'ఈన కాచి నక్కల పాలు' చేసినట్లుగా దోపిడీ దొంగలకు అప్పగించారు. రాష్ట్రంలో రాక్షసుల, రాబందుల పాలన కొనసాగుతోంది" అని మండిపడ్డారు. సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.

## రేవంత్ రెడ్డి లక్ష్యాలు విన్నాక ఛైర్మన్ పదవిని తిరస్కరించలేకపోయా

- మొదటి పేజి తరువాయి

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, సినీ నటుడు చిరంజీవి, ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ, దీరకాలిక లక్ష్యాలతో డాక్యుమెంట్‌ను రూపొందించారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు ఆయన అభినందనలు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలని ముఖ్యమంత్రి తనను అడిగారని గుర్తు చేసుకున్నారు. అప్పటికే టెక్ మహీంద్రా యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉన్నందున కుదరదని చెప్పానని, కానీ ఆయన విజన్ విన్నాక అంగీకరించినట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ చూశానని, ప్రజలనే కేంద్రంగా చేసుకుని దీనిని రూపొందించారని ఆయన ప్రశంసించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం గొప్ప అభివ ృద్ధి సాధిస్తోందని అన్నారు. దేశంలోనే వ ృద్ధి రేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. హైదరాబాద్ ఐకానిక్ నగరంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రపంచస్థాయి కంపెనీలకు ఇప్పుడు గమ్యస్థానంగా ఉందని, నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఉందని అన్నారు.దేశంలోనే వ ృద్ధి రేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సుబ్బారావు వెల్లడించారు. ప్రతి సంవత్సరం 8-9 శాతం వ ృద్ధి సాధిస్తే తెలంగాణ తన లక్ష్యాలను అందుకోగలదని అన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ నమూనాను తెలంగాణ ప్రభుత్వం ఎంచుకుందని గుర్తు చేశారు. తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ మాత్రమే కాదని, అన్‌బీటబుల్ కూడా అని పేర్కొన్నారు.

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో 3,000 డ్రోన్‌లతో షో.. గిన్నిస్ రికార్డు

- మొదటి పేజి తరువాయి

గతంలో అబుదాబిలో 2,131 డ్రోన్‌లతో నిర్వహించిన ప్రదర్శన గిన్నిస్ బుక్ రికార్డును సాధించింది. ఇప్పుడు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సులో ఆ రికార్డును అధిగమించేలా 3 వేల డ్రోన్లతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయడం విశేషం.ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రికార్డు సర్టిఫికెట్ ను అందజేశారు. ముగింపు వేడుకల సందరరేగా బాణాసంచా వెలుగులతో గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణం శోభాయమానంగా వెలిగిపోయింది.

# అనిల్ అంబానీ కుమారుడిపై సీబీఐ కేసు

- మొదటి పేజి తరువాయి

ఆఫ్ ఇండియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీబీఐ రంగంలోకి దిగింది. ఈ కేసులో జై అన్మోల్‌తో పాటు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, కంపెనీ మాజీ సీఈఓ రవీంద్ర సుధాల్కర్‌లను కూడా నిందితులుగా చేర్చారు. చీటింగ్, నేరపూరిత కుట్ర, నిధుల దుర్వినియోగం ద్వారా బ్యాంకుకు రూ.228.06 కోట్ల నష్టం కలిగించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.సీబీఐకి అందిన ఫిర్యాదు ప్రకారం, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ వ్యాపార అవసరాల కోసం బ్యాంకు నుంచి రూ.450 కోట్ల వరకు రుణ సదుపాయం పొందింది. అయితే, కంపెనీ సకాలంలో వాయిదాలు చెల్లించడంలో విఫలమవడంతో 2019 సెప్టెంబర్ 30న ఈ ఖాతాను నిరర్థక ఆస్తిగా (%ప్రీూూ%) వర్గీకరించారు.అనంతరం గ్రాంట్ థార్న్‌టన్ సంస్థ నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో కంపెనీ రుణాలుగా పొందిన నిధులను ఇతర అవసరాలకు దారి మళ్లించినట్లు తేలింది. ప్రమోటర్లు, డైరెక్టర్ల హోదాలో ఉన్న నిందితులు ఖాతాలను తారుమారు చేసి, నిధులను పక్కదారి పట్టించి బ్యాంకును మోసం చేశారని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఫిర్యాదులో ఆరోపించింది. ఈ కేసులో భాగంగా సీబీఐ అధికారులు కంపెనీకి సంబంధించిన పత్రాలు, లోన్ అకౌంట్లను పరిశీలించనున్నారు.

# భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 9:** భారత ఆర్థిక వ్యవస్థను బోలోపేతం చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు అన్నారు.
ప్రతి ఇంటా స్వదేశీ,ఇంటింటా స్వదేశీ,,
ఆత్మ నిర్బర్ భారత్ అభియాన్ కార్యక్రమం కిర్లంపూడి మండలం, పాలెం గ్రామంలో నిర్వహించారు.కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలతో, జగ్గంపేట నియోజవర్గం ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ పర్యవేక్షణలో, కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమంలో స్వదేశీ గురించి ప్రతిజ్ఞ చేయడం, ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు రాజబాబు మాట్లాడుతూ ఆత్మ నిర్బర్ భారత్ అంటే స్వావలంబన భారతదేశం అని అర్థం. ఈ పథకం ప్రకారం, భారతదేశం దేశీయ ఉత్పత్తులు, సేవలపై ఆధారపడి, ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.
స్వదేశీ పరిశ్రమల ప్రోత్సాహం,
దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం దేశీయంగా వస్తువులను ఉత్పత్తి చేయడం, దిగుమతులపై ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంద భారతి స్వామీజీ , బిజెపి సీనియర్ నాయకులు అనపర్తి వెంకటేశ్వరరావు, అల్లు శివరామకృష్ణ , ప్రధాన కార్యదర్శి కంటా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షులు కోనేటి శ్రీనివాసరావు, బుద్ధ పెద్దకాపు, బొడ్డేటి బాబురావు, బూత్ అధ్యక్షులు బొడ్డేటి చిన్నబ్బాయి, కార్యదర్శి బుద్ధ సత్యనారాయణ, ఆడారి రామచంద్రరావు, కోటేశ్వరరావు, బిజెపి మహిళ కార్యకర్తలు, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సత్యవతి



**రామచంద్రపురం, పెన్ పవర్,డిసెంబర్ 9:**
రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి (మండపేట) మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రామచంద్రపురం పట్టణంలోని 2, 4 బూత్‌ల పరిశీలకురాలిగా పార్టీ అధిష్ఠానం నియమించిన నేపథ్యంలో, ఆమె అక్కడి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి సుభాష్‌ను కలిసి పలు అంశాలపై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా, పార్టీ బలోపేతం కలిగే విధంగా కృషి చేయాలని మంత్రి సుభాష్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కాకినాడ రామారావు, స్థానిక నాయకులు గడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురంలో ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 9:**ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంఈఓలు వర ప్రసాదరావు, ఏ. సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి డా. సలీం బాషా, మండల అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్.వి. రామన్, ఐఈఆర్ టీమ్, వాడపల్లి దేవస్థాన ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
దివ్యాంగ విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలని, పౌష్టికాహారం, పరిశుభ్రత పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని అధికారులు సూచించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, బహుమతులు అందజేశారు. దాతలకు సత్కారం నిర్వహించగా, డొక్కా సీతమ్మ సేవా సమితి విందు భోజనం ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఐఈఆర్ టీమ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 9:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానంలో పవిత్రోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో సందడిగా మారింది. ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు దంపతులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి బి. వెంకటరమణమూర్తి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు.ఉత్సవాల మొదటి రోజున భాగంగా గోపూజ, గోప్రదక్షిణం, విశ్వక్సేన పూజ, పుణ్యవచనం వంటి కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించబడ్డాయి. ఋత్వికులు స్వామివారి దీక్షాధారణ, స్నపన కార్యక్రమం, అకల్మష హోమంను వైదిక మంత్రోచ్చారణలతో నిర్వహించగా, ఆలయ వాతావరణం పవిత్రంగా మారింది.
తరువాత మేళతాళాల మధ్య పుట్టమట్టి తెచ్చే పురాతన సంప్రదాయంను ఘనంగా నిర్వహించారు. యాగశాలలో అంకురార్పణ, వాస్తుపూజ, శాంతి హోమాలు జరుగగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు.
సాయంత్రం స్వామివారికి నీరజన, మంత్రపుష్పాలు సమర్పించగా, ఆలయ అధికారుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. పవిత్రోత్సవాల తొలి రోజు కార్యక్రమాలు భక్తి, వైభవాలతో నిర్వహించబడటంతో ర్యాలి గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# బొలిశెట్టిని అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు

- తాడేపల్లిగూడెం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు చంద్రబాబు నాయుడుకు ఆహ్వానం
- తాడేపల్లిగూడెం నియోజకవర్గ రోడ్లు వేయుటకు నిధులు మంజూరుకు హామీ ఇచ్చిన సీఎం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 09.**సోమవారం వెలగపూడి అమరావతి సచివాలయం సీఎంఓ బ్లాక్ వన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ కలిశారు ఈ సందర్బంగా పి ఫోర్ లో భాగంగా తాడేపల్లిగూడెంలో అభివృద్ధి చేస్తున్న ఇండోర్ స్టేడియం, జడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణం అభివృద్ధి, కడకట్ల 32 వ వార్డు నందు స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు. త్వరలోనే పూర్తికానున్న అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలకు చంద్రబాబు నాయుడిని ఆహ్వానించారు ఇదే సందర్భంగా తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం రోడ్ల దుస్థితిని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు సొంత నిధులతో పి ఫోర్ లో భాగంగా తాడేపల్లిగూడెం పట్టణాన్ని అభివృద్ధి చేస్తు మరియు ప్రజలను భాగస్వాములు చేస్తున్న శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టితో పాటు పాలూరి వెంకటేశ్వరరావు,,బేతిన సాయి గిరిధర్, పసుపర్తి రామ్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# తాడేపల్లిగూడెం టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 09.**
తాడేపల్లిగూడెం టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం ఉదయం రైల్వే స్టేషన్ రోడ్డు లో టాక్సీ స్టాండ్ నందు జరిగాయి. ఈ టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ ఎన్నికల్లో నూతన ప్రెసిడెంట్ గా పజ్జురి రమేష్, వైస్ ప్రెసిడెంట్ కడవకోలును సతీష్, సెక్రటరీ గా ఉల్లంకల చిన్న, జాయింట్ సెక్రటరీ అరిమెల్లి చిన శ్రీను, ట్రెజరర్ గముచ్చర్ల నాగ వెంకట సత్య శ్రీనివాస్, ఆర్గ్నైజరర్ గా ఎల్లాసత్యనారాయణ , మెంబర్ల ఎన్నుకొన్నారు. యూనియన్ పెద్దలు మాట్లాడుతూ సీనియర్లు దగ్గరుండి యూవత కు చురుగ్గా పనిచేస్తారు అని అని ముందు ఉండి నడిపిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పెద్దలు, చితికన శ్రీను,మేకసాయి, వేము రాధ, వర్రీ రాము,యతాం వెంకటేశ్వరరావ్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.


# రబీ సీజన్ లో రైతులకు పుష్కలంగా ఎరువులు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 9:**జిల్లాలో రబీ సీజన్ ప్రారంభమైందని, ఈ సీజన్‌లో రైతాంగం వరి పంటను సాగు చేసే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు తెలిపారు.
జిల్లాలో రబీ కాలంలో మొత్తం 60,000 హెక్టార్ల విస్తీర్ణంలో వరి పంట సాగు చేసేందుకు ప్రణాళిక రూపొందించా మన్నారు. ఇందులో సుమారు 40 శాతం వెదజల్లే విధానం (బ్రాడ్‌కాస్టింగ్) ద్వారా సాగు చేసే అవకాశం ఉందన్నారు. రాజానగరం మండలంలో 70 హెక్టార్లలో వరి నారును వేశారు. కొవ్వూరు రెవెన్యూ డివిజన్‌లో సుమారు 20శాతం నారుమడులు వేసినట్లు వివరించారు.
రబీ మొత్తం పంటల కొరకు కావలసిన ఎరువుల ప్రణాళిక సిద్ధం చేశామని, ఈ సీజన్‌లో అన్నిరకాల ఎరువులు కలిపి 1,15,000 మెట్రిక్ టన్నులు అవసరం ఉన్నప్పటికీ , 37,000 మెట్రిక్ టన్నులు సరఫరా చేయడం జరిగిందన్నారు.
యూరియా 16,000 మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా, ప్రస్తుతం 8,000 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఇబ్బందులు రాకుండా సమృద్ధిగా నిల్వ కల్పించామన్నారు. పి ఏ సి ఎ ల ద్వారా 70 శాతం, మార్క్‌ఫెడ్ , ప్రైవేట్ ద్వారా 30శాతం రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టామన్నారు.

# ఏపీ నిట్ ఆచార్యులను వరించిన అవార్డులు

- అవార్డుగ్రహీతలను అభినందించిన ఇంచార్జ్ డైరెక్టర్, రిజిస్టర్.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 09.**తాడేపల్లిగూడెం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో సేవలందిస్తున్న ఇద్దరు ఆచార్యులతోపాటు ఒక విద్యార్థినికి అవార్డులు వరించాయి. ఆయా అవార్డులను వేర్వేరు చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో వారు అందుకున్నారు. సంస్థలోని మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్యులు డాక్టర్ రఫి మొహమ్మద్ హైదరాబాద్ లోని
ఇండియన్ ఇనిస్టిట్యూట్ మెటల్స్ (ఐఐఎం) నిర్వాహకుల నుంచి బెస్ట్ స్టూడెంట్స్ అఫ్లియేట్ చాప్టర్ అవార్డును, ఇదే విభాగానికి చెందిన విద్యార్థిని జయస్మితా కే ప్రతాన్ బెస్ట్ స్టూడెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. వీరు ఇండియన్ ఇనిస్టిట్యూట్ మెటల్ నిర్వాహకులు ఈ నెల 4 నుంచి 6 వరకు హైదరాబాదులో నిర్వహించిన 79వ వార్షిక సాంకేతిక సమావేశంలో ఐఐఎం అధ్యక్షుడు, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ బి.ఎస్.మూర్తి, ఐఐఎం వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ చైర్మన్ (ఎన్.ఎఫ్.సి)డాక్టర్ కమల్ కపూర్, మిదాని చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి.ఎస్.నారాయణ మూర్తి చేతులమీదుగా పురస్కారాలను అందుకున్నారు. స్టూడెంట్స్ చాప్టర్ యాక్టివిటీస్ లో దేశంలోనే అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు డాక్టర్ రఫీ మొహమ్మద్, దేశంలోని అన్ని ఎన్.ఐ .టీలు, విశ్వ విద్యాలయాల్లోను 2025 సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ చూపినందుకు జయస్మితా కే ప్రతాన్ అవార్డులను అందుకున్నారు. వీరితోపాటు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ గుగులోతు సంతోష్ కుమార్
చంద్రదీప్ సోలార్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సిడిఎస్ఆర్ఐ), తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టిఏఎస్కె) ఐ ఈఈఈ హైదరాబాద్ సెక్షన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఈ నెల 5న నిర్వహించిన సమావేశంలో ప్రతిష్టాత్మకమైన భారతరత్న ఎం.ఎస్.స్వామినాథన్ గ్రీన్ ఎక్సలెన్స్ అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా అందుకున్నారు. విద్యుత్ వాహనాలకు సంబంధించిన బ్యాటరీ నాణ్యతా ప్రమాణాలు, బ్యాటరీ కాలపరిమితిని పెంచటం వంటి అంశాలపై డాక్టర్ సంతోష్ కుమార్ చేస్తున్న పరిశోధనలకు మెచ్చుకుని ఈ అవార్డును అందజేశారు. అవార్డుగ్రహీతలను ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ సందీప్, డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ కార్తీక్ శేషాద్రి, డాక్టర్ వీరేశ్ కుమార్, డాక్టర్ హిమబిందు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తమ సంస్థకు చెందిన ఆచార్యులు, విద్యార్థిని అవార్డులు అందుకుని సంస్థ ఖ్యాతిని ఇనుమడింపజేయటం తమకెంతో గర్వకారణంగా ఉందని వివరించారు.
డాక్టర్ రఫీ మొహమ్మద్ విద్యాభ్యాసం, అవార్డులిలా...
ఈయన స్వస్థలం విశాఖపట్నం. బీటెక్, ఎంటెక్, పీహెచ్ డి కోర్సులను ఆంధ్ర విశ్వ విద్యాలయంలో పూర్తి చేశారు. 2016లో ఏపీ నిట్ లో అధ్యాపక వృత్తిని చేపట్టారు. మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా రెండు పర్యాయాలు సేవలందించారు. ప్రస్తుతం ఐఐఎం విశాఖపట్నం చాప్టర్ వైస్ చైర్మన్ గా సుదీర్ఘకాలం నుంచి కొనసాగుతున్నారు. 2018లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ వెల్డింగ్ నుంచి ఐ.టి మిర్చందాని మెమోరియల్ రీసెర్చ్ అవార్డును, అదే సంస్థ నుంచి వీనస్ వైర్స్ అవార్డులను అందుకున్నారు. 2023లో అసోసియేషన్ ఫర్ మెటీరియల్స్ ప్రొటెక్షన్ అండ్ పెర్ఫార్మన్స్ ఇండియా నుంచి కొరోషన్ అవెర్నేస్ అవార్డును అందుకున్నారు.
డాక్టర్ సంతోష్ కుమార్ విద్యాభ్యాసం, అవార్డులిలా....
ఈయన స్వస్థలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరంగల్. ఈయన జేఎన్టీయూ హైదరాబాద్లో పిహెచ్డిని పూర్తి చేశారు. 2011లో హైదరాబాదులోని ఐసిఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్లో అధ్యాపక వృత్తిని చేపట్టారు. ఏపీ నిట్ ఆచార్యునిగా 2019లో వచ్చారు. అసోసియేట్ డీన్ గా సేవలందించారు. ప్రస్తుతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా పనిచేస్తున్నారు. 2018లో యంగ్ ఇంటర్నేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గౌరవ్ అవార్డును, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యంగ్ ఇంజనీర్ అవార్డును, 2025లో సింగపూర్ లోని నాన్యాంగ్ టెక్నాలాజికల్ యూనివర్సిటీ నుంచి యంగ్ సైంటిస్ట్ అవార్డును అందుకున్నారు.



# రైతులకు మొండి చేయి చూపిస్తున్న తాళ్లపూడి కోఆపరేటివ్ బ్యాంక్

- లోన్ కి 1బి కుదరదు, పాస్ బుక్ కావాలి




**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 9:**ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి బ్యాంకు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సూచిస్తున్నారు. మండల కేంద్రమైన తాళ్లపూడి కోఆపరేటివ్ బ్యాంకులో రైతులకు మొండి చేయి చూపిస్తున్నారు. వివరాల్లోకెళ్తే ఒక రైతు తన భూమిని తాకట్టు పెట్టుకోవడానికి కోఆపరేటివ్ బ్యాంక్ ని సంప్రదించడం జరిగింది. కోఆపరేటివ్ బ్యాంక్ సూపర్వైజర్ లోన్ ఇస్తామని చెప్పడం జరిగింది. అయితే 1బి, అడంగల్, ఈసీ, ఎస్ఆర్ఓ దగ్గర నుండి పొలం వ్యాల్యూ సర్టిఫికెట్, లీగల్ ఒపీనియన్ అన్ని తీసుకొని రమ్మని అని చెప్పడం జరిగింది. ఆ రైతు సూపర్వైజర్ కి అన్ని కాగితాలు సబ్మిట్ చేశారు. తీరా బ్యాంక్ మేనేజర్ వద్దకు ఫైల్ వెళ్లగా పాస్ పుస్తకాలు కావాలని అడిగారు. ఆ రైతు విఆర్వో కి ఫోన్ చేయగా, ఈ మధ్య కాలంలో వచ్చిన పాస్ పుస్తకాలు మా దగ్గరే ఉన్నాయి, కానీ ప్రభుత్వం ఇంకా రైతులకు ఇవ్వమని చెప్పలేదని చెప్పారు. అలాంటప్పుడు రైతులకు పాస్ పుస్తకాలు అయినా ఇవ్వాలి, లేకపోతే 1బి మీద అయిన రైతులకు లోన్ ఇవ్వాలని చాలా మంది అంటున్నారు. ఆ రైతు లోన్ కోసం కాగితాల ఖర్చుల నిమిత్తం నగదు వృధా, అమూల్యమైన సమయం వృధా అయ్యింది. తాళ్లపూడి కోఆపరేటివ్ బ్యాంకు మీద పై అధికారులు దృష్టి సారించాలని, అదేవిధంగా తగి న్యాయం చేయాలని రైతు కోరుకుంటున్నాడు.

# భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 9:** భారత ఆర్థిక వ్యవస్థను బోలోపేతం చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు అన్నారు.
ప్రతి ఇంటా స్వదేశీ,ఇంటింటా స్వదేశీ,,
ఆత్మ నిర్బర్ భారత్ అభియాన్ కార్యక్రమం కిర్లంపూడి మండలం, పాలెం గ్రామంలో నిర్వహించారు.కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలతో, జగ్గంపేట నియోజవర్గం ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ పర్యవేక్షణలో, కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమంలో స్వదేశీ గురించి ప్రతిజ్ఞ చేయడం, ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు రాజబాబు మాట్లాడుతూ ఆత్మ నిర్బర్ భారత్ అంటే స్వావలంబన భారతదేశం అని అర్థం. ఈ పథకం ప్రకారం, భారతదేశం దేశీయ ఉత్పత్తులు, సేవలపై ఆధారపడి, ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.
స్వదేశీ పరిశ్రమల ప్రోత్సాహం, దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం దేశీయంగా వస్తువులను ఉత్పత్తి చేయడం, దిగుమతులపై ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంద భారతి స్వామీజీ , బిజెపి సీనియర్ నాయకులు అనపర్తి వెంకటేశ్వరరావు, అల్లు శివరామకృష్ణ , ప్రధాన కార్యదర్శి కంటా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షులు కోనేటి శ్రీనివాసరావు, బుద్ధ పెద్దకాపు, బొడ్డేటి బాబురావు, బూత్ అధ్యక్షులు బొడ్డేటి చిన్నబ్బాయి, కార్యదర్శి బుద్ధ సత్యనారాయణ, ఆడారి రామచంద్రరావు, కోటేశ్వరరావు, బిజెపి మహిళ కార్యకర్తలు, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మంత్రులకు లోకల్ టాస్క్..

**హైదరాబాద్, డిసెంబర్ 9, పెన్ పవర్:**
: పార్టీ గుర్తుతో సంబంధం లేని ఎన్నిక. అలా అని పార్టీలకు సంబంధం లేకుండా మాత్రం ఏ ఎన్నికలు ఉండవు. ఏదో ఒక పార్టీ మద్దతుతోనే ఎక్కువమంది అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలుస్తారు. పైగా పంచాయతీ ఎన్నికలు అంటే అధికార పార్టీకి కొంత అడ్వాంటేజ్ ఉండటం కూడా కామన్. అయితే ఈక్వేషన్స్ అన్నీ తమకు అనుకూలంగా ఉన్నా..సర్పంచ్ ఎన్నికలను చాలా సీరియస్గా తీసుకుంది కాంగ్రెస్ పార్టీ.సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేయడమే కాకుండా..నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యేలు, మంత్రులకు బిగ్ టాస్క్ ఇచ్చారట. సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిపించుకుని వచ్చేవారికే భవిష్యత్ లో మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్పారట. పంచాయతీ పోరులో సరైన పనితీరు ప్రదర్శించకపోతే..ఉన్న పదవులు ఊస్ట్ అయినా దిక్కు లేదని ఇండైరెక్ట్గా వార్నింగ్ ఇచ్చారట. దీంతో సర్పంచ్ ఎన్నికల టాస్క్లో మెరిట్ సాధించేందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నారటలీడర్లు. సీఎం రేవంత్ రెడ్డి చాలా సీరియస్గా ఉండటంతో నేతలు పూర్తిగా నియోజకవర్గాల్లోనే మకాం వేస్తున్నారట.పంచాయతీ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి నేతలకు స్పష్టం చేశారట. ఈ విషయంలో పీసీసీ చీఫ్తో పాటు క్యాబినెట్ మంత్రులను పిలుచుకొని దిశానిర్దేశం చేశారట. అంతేకాదు పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని స్వయంగా సీఎం కూడా ఉమ్మడి జిల్లాల పర్యటనలు చేపట్టారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న సందర్భంగా ప్రజా పాలన సంబరాలు అంటూ..జిల్లాల టూర్లు తెస్తూ సర్పంచ్ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి.అయితే ముఖ్యమంత్రే సీరియస్ మోడ్ లో పనిచేస్తుండటంతో పాటు..అందరికీ స్పెషల్ టాస్కు అప్పగించడంతో నేతలు కూడా ఫుల్ కాన్సన్ట్రేట్ చేస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జ్ పూర్తిగా నియోజకవర్గాల్లోనే మకాం వేశారు. త్వరలో క్యాబినెట్ విస్తరణ నేపథ్యంలో ఈ ఎన్నికలను తమకు అడ్వాంటేజ్గా మార్చుకోవాలని చూస్తున్నారట. మంత్రులుగా ఉన్నవారు తమ పదవులను కంటిన్యూ చేసుకోవడానికి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారట.మంత్రి పదవులపై కన్నేసిన ఎమ్మెల్యేలు కూడా పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం సీరియస్ గా పనిచేస్తున్నారట. సర్పంచ్ ఎన్నికలు పార్టీ సింబల్తో సంబంధం లేకపోయినా..ఏ పార్టీ నేతలు బరిలో ఉన్నారనేది స్పష్టంగా తెలిసిపోతుంది. పైగా కాంగ్రెస్ మద్దతు ఇస్తున్న అభ్యర్థులు అంటూ..ఎక్కడికక్కడ మండలాల వారీగా అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. ఇంటలిజెన్స్ ద్వారా ఏ నియోజకవర్గంలో ఏ పార్టీకి చెందిన వారు గెలిచారనే ప్రభుత్వానికి నివేదిక అందుతుంది. ఇవన్నీ తమ పనితీరును స్పష్టం చేస్తాయనే..హస్తం లీడర్లు పంచాయతీ పోరును చాలా సీరియస్గా తీసుకున్నారని అంటున్నారు.పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇంత సీరియస్ గా తీసుకోవడానికి కారణం లేకపోలేదనే చెబుతున్నారు. వచ్చే జనరల్ ఎలక్షన్స్ను సమర్థవంతంగా ఎదుర్కొవాలంటే గ్రామాల్లో పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా

ఉండాలని భావిస్తున్నారట. అంతేకాదు ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే ఊర్లల్లో ఉండే నేతలే అంత్యంత కీలకం.గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు ఉంటే గెలుపు ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారట సీఎం. అందుకే సర్పంచ్ ఎలక్షన్స్ను ముఖ్యమంత్రితో సహా హస్తం లీడర్లు అందరూ సీరియస్గా తీసుకున్నారట. పంచాయతీ ఎన్నికల ఫర్ఫామెన్స్లో ఎవరు సత్తా చాటుతారో.? క్యాబినెట్ బెర్త్ కోసం ఎదురు చూస్తున్న నేతలకు పంచాయతీ గెలుపు ఎంతవరకు కలిసి వస్తుందో.? చూడాలి మరి.

# కాంగ్రెస్ బ్లేమ్ గేమ్కు బీజేపీ, బీఆర్ఎస్ పరేషాన్




**హైదరాబాద్, డిసెంబర్ 9, పెన్ పవర్:**
అటు.. ఇటు తిరిగింది.. కథ మళ్లీ మొదటికి వచ్చింది. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ అప్పుడు చర్చ టాక్స్. కారు, కమలం పొత్తు అంటూ లేటెస్ట్ హాట్ టాపిక్. పంచాయతీ ఎన్నికల వేళ అటు గులాబీ క్యాడర్లో..ఇటు కాషాయ దళంలో చర్చకు దారితీస్తోన్న అతిపెద్ద అంశమిది. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని గత ఎన్నికలప్పటి నుంచి ప్రచారం చేసుకుంటూ వస్తున్నారు కాంగ్రెస్ లీడర్లు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్ అని..గులాబీ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారంటూ రకరకాల విమర్శలు, ఆరోపణలు, గాసిప్‌లు చక్కర్లు కొట్టాయి. ఇప్పుడు సర్పంచ్ ఎలక్షన్ జరుగుతున్న టైమ్‌లో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు కొత్త రచ్చ..అటు కారు..ఇటు కమలం క్యాడర్‌లో ఇంట్రెస్టింగ్ డిస్కషన్‌గా మారింది. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ పొత్తు పెట్టుకోబోతున్నాయని..బీజేపీ హైకమాండ్‌తో గలాబీ పార్టీ నేతల ప్రాథమిక చర్చలు కంప్లీట్ అయ్యాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాదిలో బీజేపీ, బీఆర్ఎస్ ఎన్నికల పొత్తుపై స్పష్టత వస్తుందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ఉంటుందని, వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ఇటు బీజేపీలో, అటు గులాబీ పార్టీలో చర్చ జరుగుతోంది. కేవలం చర్చ మాత్రమే కాదు..ఈ రెండు పార్టీల్లో కొంత మంది నాయకులు అది జరుగుతుందని నమ్ముతున్నారట కూడా.బీజేపీ, బీఆర్ఎస్.. రెండు పార్టీలు ఒక్కటేనని పదే పదే అధికార కాంగ్రెస్ ప్రచారం చేయడం కూడా ఇందుకు కారణమన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవకతవకలు విచారణలు చేపించకపోవడానికి..కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో గులాబీ పార్టీకి ఉన్న మధ్య రహస్య బంధమే కారణమని ప్రచారం చేస్తున్నారు కాంగ్రెస్ లీడర్లు. దానికి కొనసాగింపులో భాగంగానే రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిపి పోటీ చేస్తాయన్న చర్చ జరుగుతోంది.బీఆర్ఎస్‌తో పొత్తు ప్రచారాన్ని బీజేపీ అధిష్టానం కొట్టిపారేసినట్లు తెలుస్తోంది. ఇటీవల హైదరాబాద్ వచ్చిన బీజేపీ జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ పార్టీ ముఖ్యనేతల సమావేశంలో బీఆర్ఎస్‌తో పొత్తు అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు..అలాంటిదేమి లేదని క్లారిటీ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఎవరితో పొత్తు ఉండదని, అపోహలు మాని వచ్చే ఎన్నికల నాటికి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని సంతోష్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.పొత్తులకు సంబంధించి బీజేపీ హైకమాండ్ ఇలా ఎప్పటికప్పుడు క్లారిటీ ఇచ్చినా తెలంగాణ కమలనాథులకు మాత్రం ఎక్కడో డౌట్ కొడుతోందట. కాంగ్రెస్ పార్టీ సందర్భం దొరికినప్పుడల్లా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తున్నా..బీజేపీ పెద్దలు మాత్రం అంతర్గత సమావేశాల్లో అలాంటిదేమి లేదని చెప్పడం మినహా.. దీటుగా తిప్పికొట్టడం లేదన్న టాక్ వినిపిస్తోంది.గతంలో బీఆర్ఎస్‌తో పొత్తు ప్రచారాన్ని తిప్పికొట్టడంలో విఫలం కావడంతో 2018 , 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి నష్టం జరిగిందని నేతలు గుర్తు చేస్తున్నారట. 2018 ఎన్నికలకు ముందు అప్పుడు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షా తెలంగాణలో ఏ పార్టీతో పొత్తు ఉండదని చెప్పినా..కొంత మంది బీజేపీ ముఖ్యనేతలు నమ్మలేని అంటున్నారు. ఇలా కొందరు నాయకులు అనుమానంతోనే కాలం వెల్లదీయడంతో ఆ ప్రభావం

అప్పటి ఎన్నికల్లో గట్టిగానే పడిందన్న చర్చ జరుగుతోంది.ఇక రెండేళ్ల క్రితం 2023లో జరిగిన ఎన్నికల్లోను బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్న ప్రచారం జోరుగా జరిగింది. దాన్ని తిప్పికొట్టడంలో బీజేపీ విఫలమైందని, అందుకే ఇంకా కొన్ని ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకోవాల్సి ఉన్నా.. 8కి పరిమితం కావాల్సి వచ్చిందని అంటున్నారట. ఇక బీజేపీతో పొత్తుపై ఇటు బీఆర్ఎస్ పార్టీలోనూ చర్చ జరుగుతోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సందర్భం వచ్చినప్పుడల్లా ఎవరితో పొత్తు ఉండదని చెబుతూనే ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తామంటున్నారు. అయినా రెండు పార్టీల నేతల్లో ఎక్కడో చిన్న అనుమానం మాత్రం ఉందట. మరి పొత్తు ఉంటుందో లేదో కాలం..రాజకీయ పరిస్థితులే డిసైడ్ చేయాలి.

# తెలంగాణలో రెండు కొత్త ఎయిర్ పోర్టులు




**హైదరాబాద్, డిసెంబర్ 8, పెన్ పవర్:**
తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. కొత్తగూడెం, మహబూబ్‌నగర్‌లలో విమానాశ్రయాలు సాధ్యం కాదని, నిజామాబాద్‌లోని జక్రాన్‌పల్లిలో మాత్రం అవకాశం ఉందని తెలిపింది. కొత్తగూడెం విషయంలో సాంకేతిక, భూ సంబంధిత సమస్యలు అడ్డంకిగా మారాయని చెప్పారు. వరంగల్ విమానాశ్రయ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం భూమిని అప్పగించడంపైనే ఆధారపడి ఉంటుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.తెలంగాణలో కొత్తగా విమానాశ్రయాల నిర్మాణాలపై కేంద్ర ప్రభుత్వం కీలక స్పష్టీకరణ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలాల్లో కొత్తగూడెం, మహబూబ్‌నగర్‌లలో విమానాశ్రయాల నిర్మాణం సాధ్యం కాదని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ రాజ్యసభకు తెలిపారు. బీఆర్ఎస్ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అంతర్గాం (పెద్దపల్లి), కొత్తగూడెం, మహబూబ్‌నగర్, జక్రాన్‌పల్లి (నిజామాబాద్)లలో ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కోసం స్థలాలను ప్రతిపాదించినట్లు వివరించారు.

అంతర్గాం స్థలం మినహా మిగిలిన మూడు ప్రతిపాదిత స్థలాలపై అధ్యయనం ఇప్పటికే పూర్తయిందన్నారు. ఈ అధ్యయన ఫలితాల ప్రకారం.. కొత్తగూడెం, మహబూబ్‌నగర్ స్థలాల్లో ఎయిర్‌పోర్టుల నిర్మాణం సాంకేతికంగా సాధ్యం కాదని తేలిందన్నారు. అయితే నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్‌పల్లిలో మాత్రం విమానాశ్రయ నిర్మాణానికి సాంకేతిక అవకాశం ఉన్నట్లు కేంద్రమంత్రి స్పష్టం చేశారు.కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు అంశం కొన్నేళ్లుగా చర్చలో ఉంది. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం జిల్లా యంత్రాంగం కొత్తగూడెం మండలం రామవరం, సుజాతనగర్, చుంచుపల్లి గ్రామాలకు సమీపంలో సుమారు 950 నుంచి 954 ఎకరాల స్థలాన్ని గుర్తించింది. ఇందులో దాదాపు 200 ఎకరాల వరకు పట్టా భూమి ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ భద్రాచలం వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతం ఉండటం వలన, విమానాశ్రయం నిర్మాణానికి స్థలం అనువుగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వెల్లడించింది.గుర్తించిన స్థలాన్ని పరిశీలించడానికి గతంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, కేంద్ర బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో సమీపంలో ఉన్న వాగులు, అటవీ ప్రాంతం, అలాగే ఇతర భూ సంబంధిత అంశాలను పరిశీలించారు. అయితే.. ఏఏఐ అధికారులు నిర్వహించిన సమగ్ర సాంకేతిక అధ్యయనంలో, ఈ స్థలంలో ఉన్న సాంకేతిక, భూ సంబంధిత సమస్యల కారణంగా విమానయానానికి ఇది అనువుగా లేదని ప్రతికూల నివేదిక ఇవ్వడం జరిగింది. ఈ ప్రతికూల నివేదిక కారణంగానే ప్రస్తుతం ఈ ప్రతిపాదన సాధ్యం కాదని కేంద్రం తేల్చి చెప్పింది. తాజా సమాచారం ప్రకారం.. కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంతంలో కాకుండా, దుమ్ముగూడెం మండలంలో అనువైన స్థలం ఉందా? అని అధికారులు వెతుకుతున్నట్లు తెలుస్తోంది.వరంగల్‌లోని మామూనూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ విషయంలో కేంద్రమంత్రి మురళీధర్ మొహోల్ మరో అంశాన్ని స్పష్టం చేశారు. వరంగల్ ఎయిర్‌పోర్టు ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చేతిలో ఉందన్నారు. దీని అభివృద్ధి అనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం అప్పగించాల్సిన 253 ఎకరాల భూమిపైనే ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిని పూర్తి స్థాయిలో అప్పగించిన తర్వాతే.. దాని అభివృద్ధి ప్రక్రియను ఏఏఐ చేపట్టడానికి అవకాశం ఉంటుందన్నారు.

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం..ముగ్గురు మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** నగరి మండలం, వీకేఆర్ పురం వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. తిరుచానూరు నుంచి తిరుత్తణి కి వెళ్ళుతున్న ఓ కారును , చెన్నై నుంచి తిరుపతి కి వస్తున్న కారు ఎదురెదురుగా ఢీ కొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం పోటు విభాగంలో విధులు నిర్వహించే శంకర్, సంతానం అనే ఇద్దరు పరిచారికలు గా గుర్తించారు. మరో కారు లో చెన్నై కి చెందిన మరో వ్యక్తి మృతి చెందాడు. ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.. స్థానికులు సాయంతో పోలీసులు క్షతగాత్రులను నగరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నగరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పంచనామా నిమిత్తం నగరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## సంక్రాంతి నాటికి మరో నాలుగు మల్టీప్లెక్స్ లు

**హైదరాబాద్, డిసెంబర్ 8, పెన్ పవర్:** హైదరాబాద్‌లో సినిమా కల్చర్ వేగంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా అత్యాధునిక టెక్నాలజీతో థియేటర్లను నిర్మించేందుకు సిద్ధమవుతున్నారు. కొందరు సినిమా సెలెబ్రిటీలు కూడా మల్టీప్లెక్స్‌లను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ సంక్రాంతికి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ఓడియన్ మాల్, కూకట్‌పల్లి లేక్‌షోర్ మాల్, కోకాపేటలోని అల్లు సినిమాస్ వంటి కొత్త మల్టీప్లెక్స్‌లు ప్రారంభం అవుతున్నాయి.సినిమాలంటే తెలుగు ప్రేక్షకులకు ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సినిమాల్లో అంచెలంచెలుగా ఎదిగి రాజకీయాలను ఏలుతున్న నటులను కూడా చూస్తూనే ఉన్నాం. సినిమా రంగానికి తెలుగు ప్రేక్షకులు అందిస్తున్న ఆదరణ అలాంటిది. ఈ నేపథ్యంలో ప్రపంచస్థాయి సినిమా నిర్మాణానికి హైదరాబాద్ వేదిక అవుతోంది. అందులో భాగంగానే భారీ మొత్తంలో ఖర్చు చేసి సినిమాలను నిర్మిస్తున్నారు. ఇక సిటీలో సినిమా చూసే కల్చర్ కూడా వేగంగా మారుతోంది. మారుతున్న ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా.. వారికి సరికొత్త వినోదాన్ని, అనుభూతిని అందించడానికి అత్యాధునిక టెక్నాలజీతో థియేటర్లను నిర్మిస్తున్నారు. అలా నిర్మించిన పలు థియేటర్లు ఈ సంక్రాతి నాటికి ప్రారంభం కానున్నాయి. ఆ వివరాలు..

**1. ఓడియన్ మాల్ మల్టీప్లెక్స్- ఆర్టీసీ ఎక్స్ రోడ్స్**
హైదరాబాద్‌లో సినిమా ప్రియులకు చాలా ఇష్టమైన ప్రదేశం ఆర్టీసీ ఎక్స్ రోడ్స్. హైదరాబాద్‌లో సింగిల్ స్క్రీన్ థియేటర్స్ అంటే ఫస్ట్ గుర్తొచ్చేది ఆర్టీసీ క్రాస్ రోడ్సే. ఇక్కడ సినిమా ఫ్యాన్స్‌తో పండగ వాతావరణం ఉంటుంది. ఏ కొత్త సినిమా విడుదల అయినా ఇక్కడికి అనేక మంది ప్రేక్షకులు తరలివస్తారు. ప్రసిద్ధి చెందిన సంధ్య, సుదర్శన్ థియేటర్లు ఇక్కడే ఉన్నాయి. త్వరలో ఇక్కడి ఓడియన్ మాల్‌లో 8 స్క్రీన్లతో పీవీఆర్ ఐనాక్స్ మల్టీప్లెక్స్ ప్రారంభం అవుతోంది. ప్రైమ్ ప్లేస్‌లో ఉడంటంతో ఈ మాల్‌కు పెద్ద సంఖ్యలో సినిమా ప్రియులు వస్తారని, ఈ మాల్ వినోదానికి ప్రధాన కేంద్రంగా మారుతుందని భావిస్తున్నారు.

**2. లేక్‌షోర్ మాల్ – కూకట్‌పల్లి**
కూకట్‌పల్లి వై జంక్షన్‌లో లేక్‌షోర్ మాల్ ఉంది. ఇందులో పీవీఆర్ ఐనాక్స్ మల్టీప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ మల్టీప్లెక్స్‌లో 9 స్క్రీన్‌లు ఉంటాయి. హైదరాబాద్ పశ్చిమ ప్రాంతం వాసులకు ఈ మల్టీప్లెక్స్ సరికొత్త అనుభూతి అందించనుంది. ఇందులో తెలుగుతో పాటు జాతీయ అంతర్జాతీయ సినిమాలు కూడా ప్రేక్షకులకు వినోదం పంచనున్నాయి.

**3. అల్లు సినిమాస్ – కోకాపేట**
నగరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ఒకటైన కోకాపేటలో.. అల్లు సినిమాస్ సంస్థ 4 స్క్రీన్ల మల్టీప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఇందులో దేశంలోనే అతిపెద్ద డాల్బీ సినిమా స్క్రీన్ ఏర్పాటు కానుండటం విశేషం. కాగా, జేమ్స్ కామెరూన్ దర్శకత్వంలో రూపొందిన.. సినిమా ప్రియులందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'తో గ్రాండ్‌గా ఈ మల్టీప్లెక్స్ ఓపెనింగ్ జరగనుందని తెలుస్తోంది.

**4. అపర్ణ మాల్ – శంషాబాద్**
కాగా, శంషాబాద్‌లోని అపర్ణ మాల్‌లో 7 స్క్రీన్ల మల్టీప్లెక్స్‌ను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఈ మల్టీప్లెక్స్ మార్చి 2026లో ప్రారంభం కానుందని తెలుస్తోంది.

నుంచి వస్తున్న చౌకైన డంపింగ్‌ను నియంత్రించడానికి టారిఫ్‌లు పెంచాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 10 నుంచి ఢిల్లీలో ఇరు దేశాల మధ్య కీలక వాణిజ్య ఒప్పంద చర్చలు జరగనున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరికలు చేయడం వాణిజ్య సంబంధాలలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మోసం చేస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులతో సమావేశంలో ట్రంప్ హామీ ఇచ్చారు. భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు జరగనున్న కొద్ది రోజుల ముందే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యంపై అదనపు సుంకాలు విధించాలనే యోచనలో ఉన్నట్లు ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. అమెరికా రైతులు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం గురించి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పలు దేశాలు చౌక ధరలకే బియ్యాన్ని అమెరికా మార్కెట్‌లోకి 'డంప్' చేస్తున్నాయని రైతులు వాదిస్తున్నారు. ఈ చౌక దిగుమతులు అమెరికా ఉత్పత్తిదారులను, దేశీయ ధరలను దెబ్బతీస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల కోసం 12 బిలియన్ల డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రారంభించేందుకు వైట్‌హౌస్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ట్రంప్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "వారు (ఇతర దేశాలు) మోసం చేస్తున్నారు. మేము సుంకాల విధింపు మార్గాన్ని అనుసరించవచ్చు" అని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైస్‌మిల్ సీఈఓ మెరిల్ కెన్నెడీ మాట్లాడుతూ.. తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్‌లో డంప్ చేస్తున్న దేశాల్లో భారత్, థాయ్‌లాండ్, చైనా ప్రధానంగా ఉన్నాయని ఆరోపించారు. చైనా వస్తువులు ప్యూర్టోరికోలోకి కూడా వెళు _న్నాయని.. దీనివల్ల దక్షిణాది రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అధ్యక్షుడు విధించిన సుంకాలు బాగా పని చేస్తున్నాయని.. అయితే వాటిని రెట్టింపు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. వివిధ దేశాలపై విధించిన సుంకాలను పెంచాలా అని అడిగారు. దీనికి వారు అవునని చెప్పగా.. ట్రంప్ వెంటనే ఓ నిర్ణయానికి వచ్చేశారు. ముఖ్యంగా అమెరికా రైతుల ఉత్పత్తులను దెబ్బతీసేలా ఉన్న దేశాల జాబితాను సమర్పించాలని వాణిజ్య కార్యదర్శి స్కాట్ బెసెంట్‌ను ఆదేశించారు. ఈ జాబితాలో భారత్, థాయ్‌లాండ్, చైనాలు ముందు ఉన్నాయని.. వీటిపై సత్వరం చర్యలు తీసుకుంటామని ట్రంప్ హామీ ఇచ్చారు

# జింఖానా గ్రౌండ్స్ పోటెత్తిన క్రీడాకారులు

**సికింద్రాబాద్.. పెన్ పవర్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 ఎంపిక నేపద్యంలో జింఖానా గ్రౌండ్ కు క్రీడాకారులు భారీగా తరలివచ్చారు.దాదాపు 2000 మంది అండర్ 14 ఎంపిక కోసం జింఖాన మైదానానికి ఉదయాన్నే తరలి రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది.భారీగా క్రీడాకారులు తరలి రావడంతో జింఖానా మైదానం క్రీడాకారులతో జన సందేహంగా మారింది. క్రీడాకారులు తమ తల్లిదండ్రులతో సెలక్షన్స్ కోసం వచ్చారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్స్ కోసం ప్రకటన ఇచ్చి సరైన ఏర్పాట్లు చేయకపోవడం పట్ల క్రీడాకారులు వారి తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సరైన చర్యలు చేపట్టకపోవడం వల్ల ఉదయం నుండి క్యూలైన్లో పడిగాపులు కాస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నారు. సరైన భద్రత సిబ్బంది సైతం లేరని వెంటనే హెచ్సీఏ అధికారులు సెలక్షన్స్ కోసం వచ్చిన క్రీడాకారులకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సెలక్షన్స్ జరగనున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున క్రీడాకారులు తరలివచ్చారు.

# సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా రూపు దిద్దుకున్న తెలంగాణ తల్లి

**పెద్దపల్లి: పెన్ పవర్:**సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా తెలంగాణ తల్లి విగ్రహం కలెక్టరేట్ వద్ద రూపుదిద్దుకుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ 60 ఏళ్ల ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా డిసెంబర్ 9న అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై మొదటిసారి సానుకూల ప్రకటన చేసిందని, ఆ రోజు ప్రజల పోరాట ఫలితాలను స్మరించుకుంటూ నేడు కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యమకారులను, తెలంగాణ నిపుణులతో చర్చించి ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి అధికారిక గుర్తింపు తెచ్చిందని, రాష్ట్ర సచివాలయం తో పాటు ప్రతి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం సంప్రదాయాల సంస్కృతి, పోరాట స్ఫూర్తికి ప్రత్యేకంగా నిలిచేలా తెలంగా ణ తల్లి విగ్రహాన్ని తయారు చేశామని అన్నారు. తెలంగాణ తల్లి చేతిలో ఒకవైపు కొడవలి మరోవైపు పోత్తం, జవళి సంపద సిరి సంపత్తి సూచకంగా ఉంటుందని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పాదాల వద్ద తెలంగాణ భూభాగాన్ని సూచించే చిహ్నాలు పల్లె బతుకులు సంప్రదాయాలు జానపద సంస్కృతి ప్రతికాత్మక రూపాలు కనిపిస్తాయని తెలిపారు. తెలంగాణ తల్లి ఆకృతి, వేషధారణ, ఆభరణాలు అన్ని తెలంగాణ పల్లె మహిళల సంప్రదాయ వైభవాన్ని ప్రతిభ నుంచి రూపకల్పన చేశామని, ఈ విగ్రహం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన దీర్ఘకాల పోరాటాన్ని ప్రజల త్యాగాలను జానపద సంస్కృతిక వారసత్వాన్ని మరింత చేసే శాశ్వత దినంగా భావించ పడుతుందని అన్నారు. పెద్ద పల్లి కలెక్టరేట్ను సందర్శించే ప్రజలను ఆకట్టుకునేలా విగ్రహ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతోందని, పనుల నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారుల పర్యవేక్ష ణలో నిర్మాణం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిపాలన అధికారి బి. ప్రకాష్ , ఆర్ అండ్ బి ఈ ఈ బావ్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ నుంచి క్రిస్టియన్‌గా మారిన వ్యక్తి నామినేషన్‌పై అభ్యంతరం

**పెద్దపల్లి: పెన్ పవర్:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామ సర్పంచ్ స్థానానికి సంబంధించిన రిజర్వేషన్ వివాదం తీవ్ర చర్చనీయాంశ మైంది. ఎస్సీ రిజర్వేషన్ కేటాయించిన ఈ స్థానంలో ఎస్సీ మాదిగ వర్గం నుంచి క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి ఎస్సీ సర్టిఫికెట్‌తో నామినేషన్ దాఖలు చేయడంపై గ్రామస్థుడు శంకరయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో కొలనూరు గ్రామానికి చెందిన శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం, పల్లె కనకయ్య అనే వ్యక్తి ఎస్సీ మాదిగ వర్గానికి చెందినప్పటికీ మతం మార్చుకుని క్రిస్టియన్ గా ఉన్నారు. అయినప్పటికీ ఆయన ఎస్సీ మాదిగ సర్టిఫికెట్‌ను ఉపయోగించి సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారని ఆరోపించారు. ఈ అక్రమాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ వివరాలను ఆర్డీఓ, ఎంఆర్ఓ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు శంకరయ్య పేర్కొన్నారు. క్రిస్టియన్‌గా మారి ఉన్నప్పటికీ ఎస్సీ సర్టిఫికెట్‌తో పోటీకి దిగడం నిబంధనలకు విరుద్ధమని, అధికారులు తక్షణమే ఈ సర్టిఫికెట్‌ను పరిశీలించి ఆయన నామినేషన్ను రద్దు చేయాలని కోరారు. భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పీఎస్ నుంచి పారిపోయిన గంజాయి స్మగ్లర్లు

**హైదరాబాద్: పెన్ పవర్:**పోలీస్ కస్టడిలో వున్నల గంజాయి స్మగ్లర్లు డోరును కట్ చేసి పారిపోయారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గంజాయి సరఫరా చేస్తున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున కంప్యూటర్ వద్ద ఉన్న డోరు కట్ చేసి, స్టేషన్లో ఉన్న తాళం లేని పాత బైక్పై ముగ్గురు నిందితులు తప్పించుకుని పారిపోయారు. పారిపోయిన వారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు.బ

# బాపట్లలో దొంగల ముఠా హల్చల్

**బాపట్ల: పెన్ పవర్:**బాపట్లలో దొంగలు హల్ చల్ చేసారు. స్థానిక రైలు పేట పార్కు ఎదురుబజార్ గల బావరాజుతోట ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి ఇనప రాడ్లతో గృహాలను ధ్వంసం చేసి బీభత్సాన్ని సృష్టించారు. చలికాలం అర్ధరాత్రి కావడంతో ప్రజలు అప్రమత్తం అయ్యేసరికి దొంగల ముఠా తప్పించుకుంది. స్థానిక ప్రజలు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ధ్వంసం చేసిన నాలుగు ఇళ్లల్లో మనుషులు ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## ఏపీకి 8 మంది ఐఏఎస్ అధికారుల కేటాయింపు

**న్యూఢిల్లీ: పెన్ పవర్:**కేంద్ర ప్రభుత్వం 2024 బ్యాచ్ కు ఎంపికయిన 179 మంది ఐఏఎస్ అధికారుల్లో 8 మందిని ఆంధ్రప్రదేశ్ కి కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ లేఖ రాసింది. రాష్ట్రకేడర్ కు కేటాయించినవారిలో బన్నా వెంకటేష్, ఏఆర్ పవన్ తేజ (ఆంధ్రప్రదేశ్), కె.ఆదిత్యశర్మ, చింతకింది శ్రవణ్ కుమార్ రెడ్డి (తెలంగాణ), హరిఓం పాండియా (రాజస్థాన్), నమ్రతా అగర్వాల్ (హరియాణా), ప్రియ (ఢిల్లీ), సుయష్ కుమార్ (ఉత్త రప్రదేశ్)లు ఉన్నారు. ఏపీ స్వరాష్ట్రంగా ఉన్న చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డిని ఏజీఎంయూటీ, పి.సురేష్ ను ష్ను తెలంగాణ కేడర్ కు కేటాయించారు.

# ఆ ఐదు విమానయాన సంస్థలు...అలా ముగిసాయి..

**ముంబై, డిసెంబర్ 9, పెన్ పవర్:**
దేశంలో వైమానిక రంగం ఒకప్పుడు ఎంతో ఉత్సాహంగా ఉండేది. కొత్త విమానయాన సంస్థలు వస్తుండేవి. ఫ్లైట్ ఎక్కడం అందరికీ సాధ్యమవుతుందని జనం అనుకునేవారు.కొన్ని విమానయాన సంస్థలు విలాసవంతమైన సేవలను గొప్పగా చెప్పుకుంటే, మరికొన్ని సంస్థలు చౌకగా టిక్కెట్లు అనే కల గురించి చెప్పేవి.పెరుగుతున్న అప్పులు, ఖరీదుగా మారిన ఇంధనం, తప్పుడు నిర్ణయాలు...ఇవన్నీ విమానయాన సంస్థలను నింగి నుంచి నేలకు దించేశాయి.కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ లగ్జరీ విమానాలైనా, గోఫస్ట్ చౌక విమానాలైనా, ఒక్కొక్కరిది ఒక్కొక్క ఫెయిల్యూర్ స్టోరీ. ఇక్కడ నేర్చుకోదగిన పాఠం ఏంటంటే, ఆకాశాన్ని జయించడం అంత ఈజీ కాదు.



**1. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్**

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ దగ్గరున్న సమాచారంప్రకారం, కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్‌కు ఎయిర్ ఆపరేటింగ్ పర్మిట్ 2003 సంవత్సరంలో జారీ అయ్యింది.పెరుగుతున్న ఇంధన ధరలు, అధిక ఖర్చులు, తగ్గుతున్న టిక్కెట్ల ఆదాయం తదితర కారణాలు సంస్థకు నిరంతర నష్టాలను తెచ్చిపెట్టాయి. దీంతో ఈ సంస్థ వేల కోట్ల రూపాయల అప్పులలో కూరుకుపోయింది.ఎయిర్ డెక్కన్‌ను కొనుగోలుచేసి, అంతర్జాతీయ మార్గాల్లో వేగంగా విస్తరిస్తున్నప్పటికీ లాభాలను ఆర్జించలేకపోయింది.పరిస్థితి ఎంత దారుణంగా మారిందంటే, కంపెనీ ఉద్యోగులకు జీతాలుగానీ, బ్యాంకులకు రుణాలనుగానీ సకాలంలో చెల్లించలేకపోయింది. విమానాల రద్దు మొదలైంది.చివరికి, భద్రతా, ఆర్థిక కారణాలను చూపుతూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) 2012 అక్టోబర్ 20వ తేదీన ఈ కంపెనీకి అనుమతులను రద్దు చేసింది.లోక్‌సభలో ఇచ్చిన సమాధానం ప్రకారం, డీజీసీఏ చీఫ్ 2012 అక్టోబర్ 2న ఆ విమానయాన సంస్థ సీఈవోతో సమావేశం నిర్వహించారు. కానీ ఎటువంటి ఫలితమూ సాధించలేదు.దీని తరువాత కూడా విమాన సర్వీసులను పునఃప్రారంభించడానికి కింగ్‌ఫిషర్ అనేక ప్రయత్నాలు చేసింది. కానీ ఆర్థిక పరిస్థితి చాలా దిగజారిపోవడంతో, ఆ కంపెనీ కోలుకోలేక పోయింది.కింగ్‌ఫిషర్‌కు ఆ పరిస్థితి రావడానికి ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం కూడా కారణమని భావిస్తున్నారు.

**2. జెట్ ఎయిర్‌వేస్**

జెట్ ఎయిర్‌వేస్ తన కార్యకలాపాలను 1993, మే 5వ తేదీన ఎయిర్-టాక్సీ సర్వీస్‌గా ప్రారంభించింది. ఆ సమయంలో, కంపెనీ నాలుగు బోయింగ్-737 విమానాలను లీజుకు తీసుకుని నడిపేది.1995 జనవరిలో దీనికి షెడ్యూల్డ్ ఎయిర్‌లైన్ హోదా లభించింది. అంటే, ఇప్పుడు ఇది సాధారణ ప్రయాణికుల విమానాలను నడపొచ్చు.2000ల ప్రారంభంలో జెట్ ఎయిర్‌వేస్ వేగంగా అభివృద్ధి చెందింది. దేశీయ మార్గాలతో పాటు అంతర్జాతీయ విమానాలను ప్రారంభించింది.2004లో, ఇది చెన్నై నుంచి కొలంబోకు తన మొదటి అంతర్జాతీయ విమానాన్ని ప్రారంభించింది.2005లో ఈ కంపెనీ ఇండియన్ స్టాక్ ఎక్స్చేంజ్‌లో లిస్ట్ అయ్యింది.పౌర విమానయాన మంత్రిత్వ శాఖ దగ్గరున్న సమాచారం ప్రకారం, 2018 మార్చిలో కంపెనీ భారీ నష్టాలను చవిచూసింది. వరుసగా నాలుగు త్రైమాసికాల పాటు ఇది నష్టాల్లో ఉంది. దీనివల్ల దాని నగదు నిల్వలు తగ్గిపోయాయి, సంస్థను నడపడం కష్టమైంది.ప్రభుత్వం ప్రకారం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని బ్యాంకులు కంపెనీని కాపాడటానికి వివిధ మార్గాలను అన్వేషించాయి. ఆర్‌బీఐ 'ప్రాజెక్ట్ శక్తి' కింద ఈ ఎయిర్‌లైన్ కోసం ఒక రిజల్యూషన్ ప్లాన్‌ను సిద్ధం చేశారు.కానీ జెట్ ఎయిర్‌వేస్ భాగస్వామి ఎతిహాద్, భారతీయ బ్యాంకులు ఒక ఒప్పందానికి రాలేకపోయాయి. 2019 మార్చి నాటికి, పరిస్థితి చాలా దారుణంగా మారింది. నిధుల కొరత కారణంగా అనేక విమానాలు నిలిచిపోయాయి.ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం, 2019 ఏప్రిల్ 10న కంపెనీ అంతర్జాతీయ విమానాలను నిలిపివేసింది. 2019 ఏప్రిల్ 17న జెట్ ఎయిర్‌వేస్ తన అన్ని విమానాలను నిలిపివేసింది.తర్వాత బ్యాంకులు కొత్త యజమాని లేదా మేనేజ్‌మెంట్ కోసం బిడ్లను ఆహ్వానించాయి. కానీ వారికి సరైన బిడ్ రాలేదు.ప్రతి విమానయాన సంస్థ దాని సొంత బిజినెస్ ప్లాన్‌లను తయారు చేసుకుంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. నిధుల సేకరణ, కార్యకలాపాల నిర్వహణ కంపెనీ బాధ్యత. ఏ ప్రైవేట్ విమానయాన సంస్థకైనా నిధుల సేకరణలో తమ పాత్ర ఏమీ ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**3. గో ఎయిర్**

2005 నుంచి పనిచేస్తున్న గోఎయిర్ చౌకగా సర్వీసు అందించే విమానయాన సంస్థ. దీనికి 2021 మే నెలలో గోఫస్ట్‌గా పేరు మార్చారు.ఈ కంపెనీ 2023 మే నెలలో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో దివాలా చట్టం కింద పిటిషన్ దాఖలు చేసింది. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, దివాలా ప్రక్రియలోకి వెళ్లాలనుకుంటున్నట్లుగా ఈ విమానయాన సంస్థ పేర్కొంది.ఈ సంస్థ 2010-2021 మధ్య కాలంలో 8.38 కోట్ల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చి, భారతదేశంలో మూడో అతిపెద్ద విమానయాన సంస్థగా నిలిచింది. ఆ సమయంలో, ఇది వారానికి 2,290 విమానాలను నడిపేది.2009 నుంచి 2018 వరకు నిరంతరం లాభాలను ఆర్జించినట్లు, 2019-20లో కూడా తమ వద్ద మిగులు ఉందని ఈ సంస్థ వెల్లడించింది.ఈ విమానయాన సంస్థ ప్రకటించినదాని ప్రకారం, దాదాపు 7,000 మంది ఉద్యోగులు ప్రత్యక్షంగా, మరో 10,000 మంది వరకూ పరోక్షంగా దీనిపై ఆధారపడి ఉన్నారు.లేహ్, పోర్ట్ బ్లెయిర్ వంటి క్లిష్టమైన విమానాశ్రయాలకు కూడా సేవలందిస్తున్నామని, జమ్మూ కశ్మీర్‌లో తమది అతిపెద్ద విమానయాన సంస్థ అని ఆ సంస్థ ప్రకటించుకుంది.2022లో తమ చెల్లింపులలో తేడాలు మొదలయ్యాయని కంపెనీ పేర్కొంది. వాణిజ్య భాగస్వాములు, లీజర్ల నుంచి పదే పదే నోటీసులు అందుకుంది.ఇంజిన్‌లో సమస్యలు ఎక్కువ కావడంతో ఈ సంస్థ విమానాలు చాలావరకు ఎగరడానికి వీలులేకుండాపోయాయి. మొత్తం 54 విమానాలలో 28 విమానాలు నిలిచిపోయాయని వెల్లడించింది.ఒప్పందం ప్రకారం ఇంజిన్ తయారీదారు ప్రాట్ అండ్ విట్నీ మరమ్మతులు చేయలేదని, కొత్త ఇంజిన్లను అందించలేదని ఎయిర్‌లైన్ ఆరోపించింది.కేవలం 30 రోజుల్లోనే 4,118 విమానాలను రద్దు చేయాల్సి వచ్చిందని, దీనివల్ల 77,500 మంది ప్రయాణికులకు ఇబ్బంది కలిగిందని ఎన్‌సీఎల్‌టీకి నివేదించింది.ఫార్చ్యూన్ ఇండియా ప్రకారం, 2024 ఆగస్టులో, గో ఫస్ట్ కోసం తయారు చేసిన రెస్క్యూ ప్లాన్‌ను రుణ బ్యాంకుల కమిటీ తిరస్కరించింది.తదనంతరం, 2025 జనవరి 20న, గోఫస్ట్‌ను లిక్విడేషన్ చేయాలని ఎన్‌సీఎల్‌టీ ఆదేశించింది. దీనర్థం, కంపెనీ తన అప్పులు తీర్చడానికి ఆస్తులను అమ్ముకోవాలి.ఈ ఆర్డర్‌తో, 17 సంవత్సరాలకు పైగా నడిచిన గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ కథ ముగిసింది

**4. ఎయిర్ డెక్కన్**

ఎయిర్ డెక్కన్‌ను జి.ఆర్.గోపీనాథ్ స్థాపించారు. భారతీయులకు కేవలం ఒక రూపాయి లేదా అంతకంటే తక్కువ ఖర్చుతో విమాన ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పిస్తానని ఆయన చెప్పారు.దీనిని డెక్కన్ ఏవియేషన్ లిమిటెడ్ అనే సంస్థ పేరిట నడిపేవారు.

కంపెనీ 1997లో చార్టర్డ్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీగా కార్యకలాపాలు ప్రారంభించింది.ప్రారంభంలో, హెలికాప్టర్లను మాత్రమే లీజుకు తీసుకుంది. 2003 ఆగస్టులో కార్యకలాపాలు ప్రారంభించింది. ప్రారంభంలో బెంగళూరు-హుబ్లి మార్గంలో ఒక చిన్న ఏటీఆర్ విమానాన్ని నడిపింది.ఆ కంపెనీ ఇచ్చిన సమాచారం ప్రకారం, 2006 మార్చి నాటికి, 41 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చింది. రోజుకు 226 విమానాలను నడుపుతూ, 52 విమానాశ్రయాలకు నెట్‌వర్క్‌ను విస్తరించింది.సెంటర్ ఫర్ ఆసియా పసిఫిక్ ఏవియేషన్ దగ్గరున్న సమాచారం ప్రకారం, ఫిబ్రవరి 2006లో ఇది దాదాపు 14 శాతం మార్కెట్ వాటాను సంపాదించింది. 2,410 మంది ఉద్యోగులతో భారతదేశంలో రెండో అతిపెద్ద ప్రైవేట్ ఎయిర్‌లైన్‌గా అవతరించింది.చిన్న, తక్కువ జనాభా కలిగిన పట్టణాలను పెద్ద నగరాలతో అనుసంధానించడం ఈ ఎయిర్‌లైన్ లక్ష్యం. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ప్రకారం, ఆ సమయంలో దేశంలో దాదాపు 450 విమానాశ్రయాలు ఉన్నాయి. కానీ కొన్ని మాత్రమే పెద్ద జెట్ విమానాలకు సర్వీస్ ఇవ్వగలిగేవి.అటువంటి పరిస్థితిలో, డెక్కన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రయాణం కోసం ఏటీఆర్ వంటి చిన్న టర్బోప్రాప్ విమానాలను ఉపయోగించింది. తర్వాత నెట్‌వర్క్‌ను విస్తరించింది.ఫర్ ఏవియేషన్ ప్రకారం, 2007లో, కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ ఎయిర్ డెక్కన్‌లో 26 శాతం వాటాను కొనుగోలు చేసి, దాని బ్రాండ్‌ను సింప్లిఫై డెక్కన్‌గా మార్చింది.2008లో, దీనిని మళ్లీ రీబ్రాండ్ చేసి, సింప్లిఫై డెక్కన్‌ను కింగ్‌ఫిషర్ రెడ్‌తో విలీనం చేశారు. కానీ, అప్పటికే మొదలైన కష్టాలు తగ్గలేదు.కొన్నేళ్ల విరామం తర్వాత, ఎయిర్ డెక్కన్ డిసెంబర్ 22, 2017న ప్రభుత్వ ఉడాన్ (యూడీఏఎన్) ప్రాంతీయ కనెక్టివిటీ పథకం కింద మళ్లీ కార్యకలాపాలను ప్రారంభించింది.కోవిడ్ కారణంగా ఎయిర్‌లైన్‌ను నిరవధికంగా మూసివేయాల్సి ఉంటుందని కంపెనీ సీఈవో అరుణ్ కుమార్ సింగ్ 2020 ఏప్రిల్‌లో ప్రకటించారు.

# వివాదంలో మాజీ సర్పంచ్

**ఖమ్మం, డిసెంబర్ 9 పెన్ పవర్:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. మూడు విడతల నామినేషన్ ప్రక్రియ పూర్తయింది. మరో మూడు రోజుల్లో తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. దీంతో నేతల ప్రచారంతో పల్లెలు హోరెత్తుతున్నాయి. ఎత్తులు, చిత్తులు, వ్యూహాలు, ప్రణాళికలు.. దావత్‌లు, కానుకల పంపిణీ ఇలా అన్నీ జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఓ మాజీ సర్పంచ్ చేష్టలు అందరినీ షాక్‌కు గురిచేస్తున్నాయి. ఆ గ్రామ ప్రజలను భయపెడుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ నారపోగు నాగరాజు చేస్తున్న అసాధారణ ఆచారాల వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పగలు రాజకీయ కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్న నాగరాజు, రాత్రి సమయంలో తాంత్రిక పూజలు చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అన్నం రాసులపై మాంసం, రక్త సమర్పణలు చేసి నిమ్మకాయను గాలిలో ఎగరవేసే దృశ్యాల వీడియోలు వైరల్ చేస్తున్నారు. అమాయక గిరిజన సముదాయాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమాలు చేస్తున్నారని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. డబ్బు సంపాదన ఉద్దేశంతో మూఢ విశ్వాసాలను ప్రోత్సహిస్తున్నారని గ్రామవాసులు ఫిర్యాది చేస్తున్నారు.మాజీ సర్పంచ్ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని కొమ్ముగూడెం గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అతడిని అరెస్టు చేయాలని తమను కాపాడాలని వేడుకుంటున్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే నాగరాజు గతంలో నకిలీ పాస్‌పోర్టు కేసులో శిక్ష అనుభవించాడు. బయటకు వచ్చాక రాజకీయ నాయకుడిగా, పెద్దమనిషిగా చెలామణి అవుతున్నాడు. తాజాగా తన చేష్టలతో ప్రజలను భయపెడుతున్నాడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో క్షుద్రపూజలు కలకలం రేపాయి. మాజీ సర్పంచ్ నారపోగు నాగరాజు క్షుద్రపూజలు చేస్తూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

# ఆ రోజు ఏం జరిగింది...

**హైదరాబాద్, డిసెంబర్ 9, పెన్ పవర్:**
: అధికారంలో ఉన్న నాయకులు కబ్జాలను బెదిరింపులను తమకు ఆస్తిగా భావిస్తున్నారు ప్రజలు ఇచ్చిన పేటెంట్ రైట్ అని చెప్పుకుంటున్నారు. అధికారం అండ చూసుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పుడు నేతల పుత్ర రత్నాలు కూడా అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడుతున్నారు. బెదిరింపులు, దౌర్జన్యాల గురించి ఇక ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.తెలంగాణలో రెవెన్యూ శాఖ మంత్రిగా కొనసాగుతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు హర్ష రెడ్డి నిత్యం వివాదాల్లో ఉంటున్నారు. ఆ మధ్య సింగపూర్ ప్రాంతం నుంచి నిషేధిత వస్తువులను దిగుమతి చేసుకున్నారని ఆరోపణలు వినిపించాయి. కేంద్ర దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేయడంతో అప్పట్లో కలకలం నెలకొంది. ఇప్పటికి ఈ కేసు కు సంబంధించి విచారణ కొనసాగుతూనే ఉంది. కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారుల పిలుపుమేరకు మంత్రి కుమారుడు విచారణకు ఒకసారి హాజరయ్యారు..ఇప్పుడు ఓ భూమి వాదంలో మంత్రి కుమారుడు హర్షారెడ్డి చిక్కుకున్నారు.. గులాబీ పార్టీకి సంబంధించిన అనుకూల మీడియా ఈ విషయాన్ని తెరపైకి తీసుకువచ్చింది. సంచలన ఆధారాలతో ప్రభుత్వానికి దిమ్మ తిరిగే విధంగా వార్తలను ప్రసారం చేసింది.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడెక్కడ దొరుకుతారా అని చూస్తున్న గులాబీ మీడియా.. సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న వ్యవహారాలను బయటపెడుతోంది. తాజాగా పొంగులేటి కుమారుడు హర్షా రెడ్డి సాగించిన వ్యవహారాన్ని కూడా గులాబీ అనుకూల మీడియా బయటపెట్టింది.వాస్తవానికి ఈ వ్యవహారాన్ని రాజకీయ ఆరోపణగా చాలామంది చూశారు. రాజకీయ దురుద్దేశంతోనే గులాబీ పార్టీ మీడియా ఈ వార్తలను ప్రసారం చేస్తుందని చాలామంది అనుకున్నారు. కానీ స్వయంగా మంత్రి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేయడంతో గులాబీ పార్టీ మీడియా చేసినవి ఆరోపణలు కావు.. నిజాలని తేరింది.300 కోట్ల భూమిని కబ్జా చేయడానికి మంత్రి కుమారుడు జెసిబి లతో దాడి చేయించాడని గులాబీ పార్టీ అనుకూల మీడియా ఆరోపించింది.. గండిపేట పరిధిలోని వట్టి నాగులపల్లి లో భూకబ్జాకు మంత్రి కుమారుడు ప్రయత్నించాడని.. 70 మందికి పైగా బౌన్సర్లతో భూమి చుట్టూ ఉన్న ప్రహరీ గోడను కూల్చివేశారని.. అడ్డుకున్న భూమి యజమానిపై దాడి చేశారని.. ఏడు సెక్షన్ల కింద గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారని.. పల్లవి షా అనే మహిళ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారని గులాబీ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ భూమిలో ఉన్న గోశాలను సైతం ధ్వంసం చేశారని పల్లవి తన ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిసింది.గచ్చిబౌలి పోలీసులు రాఘవ కన్స్ట్రక్షన్, మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్టు గులాబీ మీడియాలో వార్తలు వచ్చాయి. నవంబర్ 30న అర్ధరాత్రి పూట ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం. అయితే దీనిపై మొదట్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తర్జనభర్జనపడ్డారు. చివరికి ఈ వ్యవహారంపై మంత్రి ఓపెన్ అయ్యారు.. తన కొడుకు మీద కేసు నమోదు అయినట్టు ప్రకటించారు. ప్రజా పరిపాలనలో పారదర్శకత అధికంగా ఉంటుందని.. తన కుమారుడిపై కేసు నమోదైన విషయాన్ని తాను దాచిపెట్టడం లేదని.. అక్రమాలకు పాల్పడితే ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దీంతో మంత్రి మాట్లాడిన మాటలను గులాబీ పార్టీ అనుకూల మీడియా మరో విధంగా ప్రచారం చేస్తోంది. మరి దీనికి కాంగ్రెస్ పార్టీ అనుకూల మీడియా ఎలాంటి కౌంటర్ ఇస్తుందో చూడాలి.

# పక్క చూపులు చూస్తున్న రాజమోహనరెడ్డి

**నెల్లూరు, డిసెంబర్ 9, పెన్ పవర్:**
వైయస్ జగన్మోహన్ రెడ్డిలోఒక రకమైన మైనస్ ఉంది. ఆయనతో లాంగ్ జర్నీ చేసే నేతలు చాలా తక్కువ. పార్టీ ఆవిర్భావం నుంచి చూస్తే ఇది అర్థమవుతుంది. చివరకు సొంత కుటుంబ సభ్యులు సైతం ఆయనకు దూరమయ్యారు. చెల్లెలు షర్మిల రాజకీయ ప్రత్యర్థిగా మారిపోయారు. తల్లి విజయమ్మ సైతం కుమార్తెకి అండగా నిలుస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబం సైతం అడ్డగోలుగా చీలిపోయింది. అయితే ఇది జగన్మోహన్ రెడ్డి మైనస్ అనాలో.. లేకుంటే వ్యవహార శైలి వల్ల అనాలో తెలియడం లేదు. జగన్మోహన్ రెడ్డి వెంట నడిచే నాయకులు స్థిరంగా ఉండలేకపోతున్నారు. ఆయనతో జర్నీ చేసిన నేతలంతా ఒక్కొక్కరు ఆయన చేయి దాటి వెళ్ళిపోతున్నారు. తాజాగా మరో దిగ్గజనేత ఒక్కరు ఆయనకు దూరమవుతారని ప్రచారం సాగుతోంది. ఆ నేత వ్యవహార శైలి కూడా అలానే ఉంది. జగన్ చర్యలతో విసిగిపోయిన ఆ నేత ఇక పార్టీలో ఉండడం దండగ అన్న రీతికి వచ్చారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.జగన్ పార్టీ పెట్టిన కొత్తలో చాలామంది నమ్మకమైన నేతలు ఆయన చుట్టూ ఉండేవారు. విజయసాయి రెడ్డి అయితే సర్వం ఆయనే అన్నట్టు వ్యవహరించేవారు. తెలంగాణకు చెందిన కొండా సురేఖ దంపతులు. గోనె ప్రకాశరావు వంటి నేతలు ఎప్పుడో పార్టీకి దూరమయ్యారు. తెలుగుదేశం పార్టీలో కీలక పదవులు వద్దనుకుని వచ్చిన ఉమారెడ్డి వెంకటేశ్వర్లు సైతం సైడ్ అయిపోయారు. మంత్రి పదవి వదులుకొని జగన్ వెంట నడిచిన బాలినేని సైతం దూరమయ్యారు. ఇలా చెప్పుకుంటే పోతే జగన్మోహన్ రెడ్డి వెంట నడిచిన పదిమంది నేతల్లో ఎనిమిది మంది ఇప్పుడు ఆయన వెంట లేరు. ఎప్పటికప్పుడు తనతో నడిచే నేతలను మార్చుకుంటూ వెళ్తున్నారు జగన్. అదే ఇప్పుడు ఆయనకు మైనస్.తాజాగా నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని ప్రచారం సాగుతోంది. కొద్ది రోజుల కిందటే ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్మోహన్ రెడ్డికి వాస్తవాలు చెప్పడం లేదని.. ఆయన చుట్టూ కోటరీ ఉందన్నట్టు అర్థం వచ్చేలా మాట్లాడారు. అయినా సరే జగన్మోహన్ రెడ్డి నుంచి ఎంత మాత్రం మార్పు రాలేదట. కనీసం రాజమోహన్ రెడ్డి అలా ఎందుకు మాట్లాడారో కూడా తెలుసుకోలేదట. అందుకే రాజమోహన్ రెడ్డి జగన్ వైఖరి తెలుసుకొనుక పార్టీలో ఉండడం అంత శ్రేయస్కరం కాదని నిర్ణయానికి వచ్చారట. త్వరలో ఆయన సంచలన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఒకవేళ ఆయన పార్టీకి గుడ్ బై చెప్తే మాత్రం జగన్మోహన్ రెడ్డికి వ్యక్తిగతంగా లోటు. ఎందుకంటే మేకపాటి కుటుంబానికి మంచి చరిత్ర ఉంది. ఆపై జగన్మోహన్ రెడ్డి నాయకత్వంపై వీర విధేయత ఉంటూ వచ్చింది. అటువంటి కుటుంబాన్ని వదులుకుంటే మాత్రం ఆయనకు నష్టమే.మేకపాటి రాజమోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కి సమకాలీకుడు. 1985లో ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టారు. నెల్లూరు, ఒంగోలు, నరసరావుపేట పార్లమెంట్ స్థానాల నుంచి ఎంపీగా గెలిచారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేసినప్పుడు అండగా నిలబడ్డారు. ఆయన కుమారుడు గౌతమ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో జగన్ తన క్యాబినెట్లో చోటు ఇచ్చారు. అయితే ఆయన అకాల మరణంతో మరో కుమారుడు విక్రమ్ రెడ్డికి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. మొన్నటి ఎన్నికల్లో మాత్రం మేకపాటి కుటుంబం ఓడిపోయింది. అయితే వైసీపీ ఓటమి తర్వాత జగన్మోహన్ రెడ్డి గుణపాఠాలు నేర్చుకోలేదు అనేది మేకపాటి రాజమోహన్ రెడ్డి బాధ. అందుకే ఆయన బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారు. కనీసం జగన్మోహన్ రెడ్డి వాటిపై ఆరా తీయలేదు. అంటే రాజమోహన్ రెడ్డి కామెంట్స్ జగన్మోహన్ రెడ్డికి నచ్చలేదన్నమాట. దాని పర్యవసానాలు భవిష్యత్తులో ఉంటాయని రాజమోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఆయన పార్టీ నుంచి బయటకు వెళ్లేందుకు ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

# కడపలో పవర్ గేమ్...

**కడప, డిసెంబర్ 9, పెన్ పవర్:**
పోటాపోటీ ఫైట్‌తో.. కడప గడపలో పొలిటికల్ రచ్చ కాకరేపుతోంది. ఒకరి మీద మరొకరు పైచేయి సాధించేందుకు..ఎవ్వరూ తగ్గడం లేదు. ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోవడం లేదు. ఈ నేపథ్యంలో కడప మేయర్ ఎన్నిక రాజకీయ వేడిని రాజేస్తోంది. కొన్నాళ్లుగా కడప కార్పొరేషన్ గొడవ ఎంతకూ కొలిక్కి రావడం లేదు.ఒకవైపు మేయర్ సురేష్ బాబుపై ప్రభుత్వం వేసిన అనర్హతపై రచ్చ నడుస్తూనే ఉంది. మరోవైపు ఆయన హైకోర్టులో న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారు. 9న కోర్టు విచారణ ఉండగా..ఒక్క రోజు గ్యాప్‌లోనే 11వ తారీఖున కౌన్సిల్ మీటింగ్‌కు షెడ్యూల్ ఫిక్స్ అయింది. కార్పొరేటర్లందరూ తప్పకుండా హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ ఇన్విటేషన్ పంపడం చర్చనీయాంశంగా మారింది. మేయర్‌పై అనర్హత వేటును కోర్టు కొట్టి పారేస్తుందా.? కౌన్సిల్ మీటింగ్ జరిగితే మరోసారి రసాభాసా జరుగుతుందా అనేది ఉత్కంఠ రేపుతోంది. కడప మేయర్‌గా సురేష్‌బాబు మొన్నటివరకు పదవిలో ఉన్నారు. ఆయనపై అవినీతి ఆరోపణలు..సొంత కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు ఇవ్వడం వంటి అలిగేషన్స్‌తో..టీడీపీ పట్టుబట్టి సురేష్‌బాబును పదవి నుంచి తొలగించింది. తన మీద తీసుకున్న చర్యలను సవాల్ చేస్తూ..అకారణంగా మేయర్ సీటు నుంచి తనను తొలగించారని సురేష్ బాబు న్యాయపోరాటం చేస్తున్నారు.ఇప్పటికే పలుసార్లు కోర్టు ఆదేశాలు ఇవ్వడం..టీడీపీ నేతలు, కూటమి ప్రభుత్వం దానిపై అప్పీల్‌కు వెళ్లడం కామన్ అయిపోయింది. 11వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని..ప్రతి కార్పొరేటర్ రావాలని కడప జేసీ ఇప్పటికే ఆహ్వానం పంపించారు. కడప నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో 11వ తేదీన ఉదయం 11 గంటలకు కొత్త మేయర్ ఎన్నిక జరగనుంది. జాయింట్ కలెక్టర్ కార్పొరేటర్లకు పంపిన ఆహ్వానంతో మున్సిపల్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.కడప కార్పొరేషన్‌లో 50 స్థానాలు ఉంటే..అందులో ఒకటి టీడీపీ, మరొకటి ఇండిపెండెంట్..48 స్థానాల్లో వైసీపీ గెలిచింది. ఇద్దరు కార్పొరేటర్లు చనిపోగా..కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు మంది వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. ఇప్పుడు కార్పొరేషన్‌లో వైసీపీ సంఖ్యా బలం 40కి చేరింది.మేయర్ ఎన్నిక అనివార్యమన్న ప్రచారం నేపథ్యంలో.. టీడీపీ ఇప్పటికే పోటీ చేయబోమని చెప్పింది. ఇక వైసీపీలోనే మేయర్ సీటు కోసం ఆశావహులు పెద్ద ఎత్తున లాబీయింగ్ చేస్తున్నారట. కడప మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం..వచ్చే ఏడాది మార్చి 18న ముగియనుంది. అంటే ఎవరు మేయర్ అయినా..ఇంకో మూడు నెలలు మాత్రమే పదవిలో ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మేయర్ అయ్యేదెవరు.? వైసీపీ అధినేత ఆశీస్సులు ఎవరికి అనేది ఉత్కంఠ రేపుతోంది.మేయర్ ఎన్నికకు దూరంగా ఉంటామని టీడీపీ చెప్పినప్పటికీ..ఇంటర్నల్‌గా మేయర్ పీఠం కోసం పెద్ద ప్లానే వేస్తున్నారట తెలుగు తమ్ముళ్లు. కూటమి తరఫున టీడీపీ మేయర్ పీఠాన్ని సొంతం చేసుకోవాలంటే 26 మంది సభ్యుల బలం ఉండాలి. అయితే కడప చుట్టుపక్కల ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్‌అఫీషియో మెంబర్స్‌తో పాటు వైసీపీ నుంచి కొంతమంది కార్పొరేటర్ల సైకిల్ ఎక్కేందుకు రెడీగా ఉన్నారని టీడీపీ ధీమాగా ఉందట.కడప మేయర్ పదవిని వైసీపీకి దక్కకుండా చేయాలనేది టీడీపీ స్కెచ్ అంటున్నారు. మరోవైపు సురేష్ బాబు స్థానంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగంను తాత్కాలిక మేయర్‌గా కొనసాగుతున్నారు. అయితే తనను అకారణంగా పదవి నుంచి తొలగించారంటూ..మేయర్ ఎన్నికల నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ సురేష్ బాబు హైకోర్టులో వేసిన పిటిషన్‌పై విచారణ జరగనుంది. కోర్టు ఇచ్చే తీర్పు తర్వాతే మేయర్ ఎన్నికపై ఫుల్ క్లారిటీ రానుంది. కడప మేయర్ సీటుకు ఎన్నికలు జరిగితే మాత్రం తీవ్ర ఉత్కంఠకు తెరలేపే చాన్స్ అయితే ఉందంటున్నారు. చూడాలి మరి ఏం జరగబోతోందో.?

# బియ్యంపై అదనపు సుంకాలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9, పెన్ పవర్:**
భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యంపై అదనపు సుంకాలు విధించేందుకు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి సంకేతాలు ఇచ్చారు. అమెరికన్ రైతులను కాపాడేందుకు గానూ భారత్, చైనా, థాయ్‌లాండ్‌ల నుంచి వస్తున్న చౌకైన డంపింగ్‌ను నియంత్రించడానికి టారిఫ్‌లు పెంచాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 10 నుంచి ఢిల్లీలో ఇరు దేశాల మధ్య కీలక వాణిజ్య ఒప్పంద చర్చలు జరగనున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరికలు చేయడం వాణిజ్య సంబంధాలలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మోసం చేస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులతో సమావేశంలో ట్రంప్ హామీ ఇచ్చారు. భారత్–అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు జరగనున్న కొద్ది రోజుల ముందే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యంపై అదనపు సుంకాలు విధించాలనే యోచనలో ఉన్నట్లు ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. అమెరికా రైతులు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం గురించి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పలు దేశాలు చౌక ధరలకే బియ్యాన్ని అమెరికా మార్కెట్‌లోకి 'డంప్' చేస్తున్నాయని రైతులు వాదిస్తున్నారు. ఈ చౌక దిగుమతులు అమెరికా ఉత్పత్తిదారులను, దేశీయ ధరలను దెబ్బతీస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల కోసం 12 బిలియన్ల డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రారంభించేందుకు వైట్‌హౌస్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ట్రంప్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "వారు (ఇతర దేశాలు) మోసం చేస్తున్నారు. మేము సుంకాల విధింపు మార్గాన్ని అనుసరించవచ్చు" అని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైస్‌మిల్ సీఈఓ మెరిల్ కెన్నెడీ మాట్లాడుతూ.. తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్‌లో డంప్ చేస్తున్న దేశాల్లో భారత్, థాయ్‌లాండ్, చైనా ప్రధానంగా ఉన్నాయని ఆరోపించారు. చైనా వస్తువులు ప్యూర్టోరికోలోకి కూడా వెళ్తున్నాయని.. దీనివల్ల దక్షిణాది రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అధ్యక్షుడు విధించిన సుంకాలు బాగా పని చేస్తున్నాయని.. అయితే వాటిని రెట్టింపు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. వివిధ దేశాలపై విధించిన సుంకాలను పెంచాలా అని అడిగారు. దీనికి వారు అవునని చెప్పగా.. ట్రంప్ వెంటనే ఓ నిర్ణయానికి వచ్చేశారు. ముఖ్యంగా అమెరికా రైతుల ఉత్పత్తులను దెబ్బతీసేలా ఉన్న దేశాల జాబితాను సమర్పించాలని వాణిజ్య కార్యదర్శి స్కాట్ బెసెంట్‌ను ఆదేశించారు. ఈ జాబితాలో భారత్, థాయ్‌లాండ్, చైనాలు ముందు ఉన్నాయని.. వీటిపై సత్వరం చర్యలు తీసుకుంటామని ట్రంప్ హామీ ఇచ్చారు

# బెంగాల్ లో మార్పు మొదలైనట్టేనా

**కోల్ కత్తా, డిసెంబర్ 9, పెన్ పవర్:** మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల ఆ రాష్ట్రంలో జరిగిన మతపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం రోజున భారీగా హిందువులు ఒక్కచోట చేరి.. మెగా భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది వస్తారని అంచనా వేయగా.. అంతకుమించి.. ఏకంగా 6.5 లక్షల మంది హిందువులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. సనాతన సంస్కృతి సంసద్ ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది.కోల్‌కతాలో గీతా పారాయణ కార్యక్రమానికి ఒక రోజు ముందు.. అంటే శనివారం రోజున ముర్షిదాబాద్‌లోని రెజినగర్‌లో జాతీయ రహదారి 12 పక్కన బాబ్రీ తరహా మసీదు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ మసీదు నిర్మాణం చేస్తానని ప్రకటించిన టీఎంసీ ఎమ్మెల్యే హుమాయున్ కబీర్‌ను.. మమతా బెనర్జీ.. పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయినప్పటికీ వెనక్కి తగ్గని హుమాయున్ కబీర్.. మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణముల్ కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై హుమాయున్ కబీర్‌ను సస్పెండ్ చేశారు. 1992 డిసెంబర్ 6వ తేదీన ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేసిన వార్షికోత్సవం రోజునే ఈ మసీదు నిర్మాణానికి శంకుస్థాపన జరగడంతో ఇది తీవ్ర రాజకీయ విమర్శలకు దారితీసింది. ఈ కార్యక్రమానికి సౌదీ అరేబియా నుంచి మత పెద్దలు హాజరయ్యారు. అంతేకాకుండా 40 వేల మందికి పైగా ప్రజలకు బిర్యానీతో విందు ఏర్పాటు చేశారుముర్షిదాబాద్ సంఘటన జరిగిన వెంటనే కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ గీతా పారాయణం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. 'పంచ లఖోం కొంఠే గీతా పాఠ్' (ఐదు లక్షల కంఠాలతో గీతా పారాయణం) అనే పేరుతో.. పశ్చిమ బెంగాల్ నలుమూలల నుంచి.. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు హాజరయ్యారు. నిర్వాహకుల అంచనా కంటే ఎక్కువ మంది దాదాపు 6.5 లక్షల మంది పాల్గొన్నారు.హిందువుల సామూహిక చైతన్యం ఫలితమేనని బీజేపీ నాయకుడు దిలీప్ ఘోష్ వెల్లడించారు. భగవద్గీత ప్రతి ఒక్కరినీ ఏకం చేయడానికి ఉత్తమ మాధ్యమమని పేర్కొన్నారు. బెంగాల్‌కు గీతా పారాయణం అవసరమని.. ఎందుకంటే హిందుత్వానికి ప్రమాదం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత కార్తీక్ మహారాజ్ (ప్రదీప్తానంద మహారాజ్).. భగవద్గీత హిందువులందరినీ ఏకం చేసే అత్యంత పవిత్రమైన గ్రంథమని.. బెంగాల్‌ను రక్షించడానికి సన్యాసుల ఆశీస్సులు అవసరమని తెలిపారు.

# ఏపీలో ఏఎండీ అసెంబ్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి

### ఏఎండీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వంశీతో మంత్రి లోకేష్ భేటీ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏఎండీ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విభాగం) వంశీ బొప్పనతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విజనరీ లీడర్ చంద్రబాబుగారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారవుతోంది. ఏపీలో ఎలక్ట్రానిక్స్ రంగ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రానిక్స్ %డ% సెమీ కండక్టర్ పాలసీని ప్రకటించారు. ఏపీలోని ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లలో (శ్రీసిటీ, కొప్పర్తి,) ఏఎండీ ఉత్పత్తుల అసెంబ్లింగ్, టెస్టింగ్, ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటు చేసి, సప్లయ్ చెయిన్ లో భాగస్వామ్యం వహించాలని కోరారు. ఏఎండీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వంశీ బొప్పన మాట్లాడుతూ... యూఎస్ వెలుపల ఏఎండీ అతి పెద్ద ఆర్ అండ్ హబ్ భారత్ లోనే నిర్వహిస్తున్నాం. బెంగుళూరు, హైదరాబాద్, ఢిల్లీ క్యాంపస్ లలో సిలికాన్ డిజైన్, సాఫ్ట్ వేర్, ఏఐ ఆవిష్కరణలకు ప్రాధాన్యత నిస్తున్నాం. అధునాతన చిప్ ఉత్పత్తి కోసం టిఎస్ఎంసి, గ్లోబల్ ఫౌండ్రీస్, ప్యాకేజింగ్ భాగస్వామ్యాలతో కలిసి పనిచేస్తున్నాం. ఏఐ ఆధారిత డేటా సెంటర్ ట్రాన్స్‌ఫర్మేషన్, అధిక పనితీరు గల కంప్యూటింగ్, నెక్స్ట్ జెన్ గేమింగ్ లో కీలకపాత్ర పోషిస్తున్నాం. భారతీయ టెక్ దిగ్గజాలు, స్టార్టప్ లు, ప్రభుత్వ విభాగాలతో కలిసి సూపర్ కంప్యూటింగ్, క్లౌడ్ అడాప్షన్ వంటి డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టిసారించామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. (ఏఎండీ సంస్థ గత ఏడాది అధిక పనితీరుగల సిపియు, జిపియు, అడాప్టివ్ ఎస్ఓసిలు, డేటా సెంటర్ సొల్యూషన్స్ అమ్మకాల ద్వారా గత ఏడాది సుమారు $27 బిలియన్ల వార్షికాదాయం సాధించింది.)

# కొండగుడి పండగకు పోటెత్తిన భక్తులు

**విశాఖపట్నం: పెన్ పవర్:** పాతపట్నం కొండగుడి పండగకు భక్తులు పోటెత్తారు.ఏటా జరిగే కొండగుడి పండగకు పలు ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తుంటా రు.పాత పోస్టాఫీస్ వద్ద గల కొండ గుడి పై కొలువుదీరి కులమతాలతో సంబంధం లేకుండా భక్తులంతా కొలిచే తల్లి అమలోద్భవి విశాఖ పురి మేరిమాత.మేరీ మాత పుణ్యక్షేత్రం విశాఖపురికి ప్రత్యేక ఆభరణం. దీనినే కొండగుడిగా భక్తులు పిలుచుకుంటారు. మేరిమాత ఉత్సవం పురస్క రించుకొని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. వాయిస్ ... ఏటా డిసెంబరు 8వ తేదీ కొండపై ఉత్సవ సందడి కనువిందు చేస్తుంది. నవంబరు 29వ తేదీన ఇందుకు శ్రీకారం చుట్టి తొమ్మిది రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. చివరి రోజు అమలోద్భవి పండుగ ప్రత్యేకం. 155 ఏళ్ల చరిత్ర కలిగిన రోస్హిల్స్ అమలోద్భవి మాత దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి విశ్వాసకులు క్యూ కడతారు. కులమతలాలకు అతీతంగా క్రైస్తవులు, హిందువులు, ముస్లింలు, ఇతర వర్గాలు మేరీమాత దర్శనం చేసుకుని ఆశీర్వాదం పొందుతారు. రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు తలనీలాలు, మొక్కుబడులు సమర్పించుకుంటారు.ఈ సారి కూడా అధిక సంఖ్యలో తరలిరావడంతో కొండగుడి వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# అమలోద్భవిమాత 72వ వార్షికోత్సవ మహోత్సవాలు

**అమలాపురం: పెన్ పవర్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం మహిపాలవారి వీధిలో కొలువై ఉన్న కేథలిక్ ఆరాధ్యదైవం అమలోద్భవిమాత పుణ్యక్షేత్రంలో 72వ వార్షికోత్సవ మహోత్సవాలు రెవరెండ్ ఫాదర్ బెల్లంకొండ ఇన్యాస సౌరయ్య ఆధ్వర్యంలో సోమవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

నవదిన ప్రార్థనలు సమాప్తమయ్యాక, కాథలిక్ సంఘ విశ్వాసులు, జేసుసభ గురువులు, ఉపదేశకులు, సంఘపెద్దలు, సిస్టర్స్, యూత్ వింగ్, మరియదళ సభ్యులు కలిసి పట్టణంలో పవిత్ర జపమాల ఉచ్చరిస్తూ భారీ ఊరేగింపు నిర్వహించారు. ఫాదర్ బెల్లంకొండ సౌరి మాట్లాడుతూ అమలోద్భవిమాత మహోత్సవాలను ఈసారి ఎంతో భక్తి ప్రపత్తులతో నిర్వహించాం. 25 మంది విచారణ గురువులను ఆహ్వానించి, అమలాపురంలో కాథలిక్ మత విశ్వాసం విశిష్టత పెంచేలా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. పుణ్యక్షేత్ర అభివృద్ధి, రానున్న క్రిస్మస్ ం బాల యేసు జన్మదిన వేడుకలను కూడా ఇదే భక్తిశ్రద్ధతో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

# కవిత ఫోటోను తొలగించిన బీఆర్ఎస్ నేతలు

**కూకట్ పల్లి: పెన్ పవర్:** కూకట్ పల్లి నియోజకవర్గంలో బి.ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్సీ కవిత పోస్టర్ ను తొలగించి వేశారు. సోమవారం నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండించారు. పార్టీ నుండి విడిపోయి వేరే పార్టీ పెట్టిన కెసిఆర్ మీద ఉన్న అభిమానం మహిళని గౌరవంతోనే ఫోటోను ఉంచామని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు.

# కవిత హైదరాబాద్ ఎమ్మెల్యేలపై గౌరవం లేకుండా మాట్లాడుతుంది

### ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్: పెన్ పవర్:** చరిత్ర హీనురాలు కవిత మా పై మాట్లాడే అర్హత లేదు..నీ చరిత్ర ఏంటి నీ బతుకు ఏంటి తమకు తెలుసని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అయన ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మండిపడ్డారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ కోసం హైదరాబాద్ ఎమ్మెల్యేలు కలిసి నడిస్తే బీ.టీ బ్యాచ్ అని అందరిపై ఫైర్ అయ్యారు.. తాము అందరం తెలంగాణ కోసం పని చేశాం. మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచా. ఇలాంటి కుక్కలు చాలామంది ఇక్కడికి వచ్చి మొరిగి పోయారు..కేసీఆర్ పై అభిమానంతో మా ఎమ్మెల్యే లు మాట్లాడటం లేదని అన్నారు.నీ బండారం బయట పెడితే తెలుస్తుంది.. ఏ బంగారం షాపు వదలలేదు. నేను నీ వ్యక్తిగతం గురించి మాట్లాడితే తట్టుకోలేవు.. జాగ్రత్త నీ చిట్టా నా దగ్గర ఉంది ..పెద్ద ఆయన కోసం ఊరుకొంటున్న. మర్యాదగా చెపుతున్న జాగ్రత్త మాట్లాడాలి . పదేళ్లు పదవులు అనుభవించి ఇప్పుడు బిసి వాదం ఎత్తుకొన్నావు. కవిత ఉంటున్న ఇప్పటి ఇల్లు ప్రస్తుతం సీఎం రేవంత్ కి కూడా అంత పెద్ద ఇల్లు లేదు. ట్రక్ పార్కు గురించి ఏం తెలుసు.. కేపీహెచ్బీ లో స్వంత నిధులతో స్కూల్ మేము కడుతున్నాం..ఏం తెలుసు నీకని మండిపడ్డారు. ఇంకోసారి మా పార్టీ పై కానీ మా ఎమ్మెల్యేల పై కానీ మాట్లాడితే ఊరుకోను... హైదరాబాద్ ప్రజలను ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు. మేము ఉద్యమం చేశామని ఎప్పుడూ చెప్పుకోలేదని అన్నారు.

# కమిషనర్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు

# తనిఖీల్లో పాల్గొన్న వరంగల్ సీపీ

**వరంగల్: పెన్ పవర్:** వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ట్రైసిటీ పరిధిలో పోలీసు సిబ్బంది సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని కాలనీలను దిగ్బంధం చేసి ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. అనుమానిత వ్యక్తుల వాహనాలు, ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు.

# పాకిస్థాన్‌లో సంచలనం.. టాప్ సెర్చ్ అథ్లెట్‌గా భారత క్రికెటర్!

- పాకిస్థాన్‌లో మోస్ట్ సెర్చ్‌డ్ అథ్లెట్‌గా నిలిచిన అభిషేక్ శర్మ
- ఆసియా కప్‌లో పాక్ బౌలర్లపై విధ్వంసకర బ్యాటింగే కారణం
- ఈ జాబితాలో విరాట్ కోహ్లీకి చోటు దక్కకపోవడం గమనార్హం
- భారత్‌లోనూ టాప్-3 సెర్చ్ జాబితాలో నిలిచిన అభిషేక్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్ 2025 సంవత్సరానికి గాను విడుదల చేసిన 'ఇయర్ ఇన్ సెర్చ్' జాబితాలో ఒక ఆసక్తికర విషయం వెల్లడైంది. పాకిస్థాన్‌లో అత్యధిక మంది వెతికిన క్రీడాకారుల జాబితాలో ఒక భారత యువ క్రికెటర్ అగ్రస్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. పాకిస్థాన్‌లో ఎంతో ఆదరణ ఉన్న విరాట్ కోహ్లీ వంటి స్టార్ ఆటగాళ్లను కాదని, భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మ పాక్‌లో టాప్ సెర్చ్ అథ్లెట్‌గా నిలవడం విశేషం.
ఇటీవల ముగిసిన ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై అభిషేక్ శర్మ ప్రదర్శించిన విధ్వంసకర బ్యాటింగే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. 15 రోజుల వ్యవధిలో భారత్, పాకిస్థాన్ మూడుసార్లు తలపడగా, అభిషేక్ తన అద్భుతమైన ఆటతీరుతో పాక్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా పాక్ స్టార్ బౌలర్ షాహీన్ అఫ్రిది బౌలింగ్‌లో పవర్‌ప్లేలో ఆయన చెలరేగి పరుగులు సాధించాడు. లీగ్ దశలో 13 బంతుల్లో 31 పరుగులు, సూపర్ ఫోర్ మ్యాచ్‌లో 39 బంతుల్లో 74 పరుగులతో అదరగొట్టాడు. ఫైనల్‌లో విఫలమైనా, అతని మునుపటి ప్రదర్శన పాక్‌లో అభిషేక్ పై సెర్చ్ పెరిగేలా చేసింది.గూగుల్ విడుదల చేసిన ఈ జాబితాలో అభిషేక్ శర్మ తర్వాత పాకిస్థాన్ క్రికెటర్లు హసన్ నవాజ్, ఇర్ఫాన్ ఖాన్ నియాజీ, సాహిబ్జాదా ఫర్హాన్ వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కేవలం పాకిస్థాన్‌లోనే కాకుండా భారత్‌లోనూ అభిషేక్ శర్మ టాప్-3లో నిలిచాడు. ఐపీఎల్ 2025లో సత్తా చాటిన వైభవ్ సూర్యవంశీ, ప్రియాంశ్ ఆర్యల తర్వాత అభిషేక్ మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆసక్తికరంగా ఇరు దేశాల్లోనూ 'భారత్-పాకిస్థాన్' మ్యాచ్‌ల కంటే ఇతర సిరీస్‌ల గురించే ఎక్కువగా వెతికారు. భారత్‌లో 'ఇండియా వర్సెస్ ఇంగ్లండ్' మ్యాచ్ టాప్‌లో నిలవగా, పాకిస్థాన్‌లో 'పాకిస్థాన్ వర్సెస్ దక్షిణాఫ్రికా' మ్యాచ్ గురించి అత్యధికంగా సెర్చ్ చేశారు.

# ఐపీఎల్ 2026 మినీ వేలం.. టైమింగ్, లైవ్ స్ట్రీమింగ్, ఆటగాళ్ల కనీస ధర వివరాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ వేలానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. డిసెంబర్ 16న అబుదాబిలోని ఎతిహాద్ అరీనాలో జరగనున్న వేలానికి రంగం సిద్ధమైంది. 350 మంది ఆటగాళ్ల జాబితాను మంగళవారం (డిసెంబర్ 9) బీసీసీఐ ప్రకటించింది. వేలానికి ముందు దాదాపు అన్ని జట్లు తమ ప్రధాన ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. దీంతో కొంతమంది స్టార్ ఆటగాళ్లు ఈ మినీ వేలంలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. కామెరాన్ గ్రీన్, వెంకటేష్ అయ్యర్, రవి బిష్ణోయ్, డేవిడ్ మిల్లర్, మహేష్ తీక్షణ వంటి స్టార్ ఆటగాళ్లు భారీ ధర పలకడం ఖాయంగా మారింది. స్టీవ్ స్మిత్, డికాక్ లాంటి వెటరన్ ప్లేయర్స్ పై ఆసక్తి నెలకొంది. ఐపీఎల్ 2026 వేలం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతుందని బీసీసీఐ మంగళవారం (డిసెంబర్ 9) తెలిపింది. %ఖాజు%లో సమయం ప్రకారం మధ్యాహ్నం 1:00 గంటలకు స్టార్ట్ కానుంది. మినీ వేలం కాబట్టి ఒకే రోజులో వేలం ముగియనుంది. మొదటి 70 మంది ఆటగాళ్లతో తొలి రౌండ్ వేలం ప్రారంభమవుతుంది. గత నెలలో జరిగిన మహిళల మినీ వేలం మధ్యాహ్నం 3:30 నిమిషాలకు జరిగింది. 6-7 గంటల వ్యవధిలో ముగిసింది. అయితే మెన్స్ మినీ ఆక్షన్ 10 గంటల్లో ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**లైవ్ స్ట్రీమింగ్, లైవ్ టెలికాస్టింగ్ వివరాలు:**
లైవ్ టెలికాస్ట్: స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ ఈ ఈవెంట్ ను ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది
లైవ్ స్ట్రీమింగ్: జియో హాట్ స్టార్ యాప్, వెబ్‌సైట్ లో లైవ్ చూడొచ్చు

మొత్తం 350 మంది ఆటగాళ్లు డిసెంబర్ 16న జరగబోయే మినీ వేలానికి అందుబాటులో ఉంటారు. 350 మంది ఆటగాళ్లలో 240 మంది ఇండియన్ ప్లేయర్స్ కాగా.. మిగిలిన 110 మంది విదేశీ ఆటగాళు ఉన్నారు. ఈ జాబితాలో 112 మంది క్యాప్డ్ ప్లేయర్లు ఉంటే.. 238 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు వేలానికి సిద్ధంగా ఉన్నారు. 238 మందిలో 224 మంది ఇండియన్స్ కాగా.. కేవలం 14 మంది అన్‌క్యాప్డ్ విదేశీ ఆటగాళు ఉన్నారు. ఈ మెగా ఆక్షన్ లో మొత్తం 77 స్లాట్‌లు అందుబాటులో ఉంటాయి. వాటిలో 31 విదేశీ ఆటగాళ్లకు ఉన్నాయి. మొత్తం 10 జట్ల వద్ద రూ. 237.55 కోట్లు ఉన్నాయి.

**బేస్ ధర ఆటగాళ్ల వివరాలు:**
రూ.2కోట్లు – 40
రూ.1.50 కోట్లు – 9
రూ.1.25కోట్లు – 4
రూ.1 కోటి – 17
రూ.75 లక్షలు – 42
రూ.50 లక్షలు – 4
రూ.40 లక్షలు – 7
రూ. 30 లక్షలు -227,మొత్తం: 350

# ఓపెనర్ కాదు.. మిడిల్‌లోనూ శాంసన్‌కు నో ఛాన్స్.. తొలి టీ20లో వికెట్ కీపర్‌గా జితేష్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, సౌతాఫ్రికా జట్లు తొలి టీ20 ఆడేందుకు సిద్ధమవుతున్నాయి. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ లో భాగంగా తొలి టీ20 మంగళవారం (డిసెంబర్ 9) జరగనుంది. కటక్ వేదికగా బారబత్ స్టేడియంలో తొలి టీ20 మ్యాచ్ కు ఆతిథ్యమివ్వనుంది. తొలి టీ20 టీమిండియా వికెట్ కీపర్ సంజు శాంసన్ కు ప్లేయింగ్ 11లో చోటు దక్కే అవకాశాలు కనిపించడం లేదు. శాంసన్ స్థానంలో జితేష్ శర్మకు తుది జట్టులో ఛాన్స్ దక్కనుంది. శాంసన్ తో పోల్చుకుంటే జితేష్ మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేయగలడని భారత యాజమాన్యం భావిస్తున్నట్టు సమాచారం. దీంతో తొలి టీ20లో శాంసన్ కు నిరాశ తప్పకపోవచ్చు. తొలి టీ20కి ముందు శాంసన్ ఓపెనర్ కాదని సూర్య చెప్పిన సంగతి తెలిసిందే. గిల్, అభిషేక్ భారత ఇన్నింగ్స్ ను ఆరంభిస్తారని సూర్య కన్ఫర్మ్ చేశాడు. సూర్య మాటలతో శాంసన్ మిడిల్ ఆర్డర్ లో ఆడతారని భావించారంతా. అయితే మిడిల్ ఆర్డర్ లో జితేష్ ను భారత యాజమాన్యం నమ్మకముంచినట్టు వార్తలు వస్తున్నాయి. చివరిసారిగా ఇండియా ఆస్ట్రేలియాతో సిరీస్ ఆడినప్పుడు శాంసన్ రెండో టీ20లో నాలుగు బంతుల్లో రెండే పరుగులు చేసి విఫలమయ్యాడు. టాపార్డర్ లో అవకాశం ఇచ్చినా వచ్చిన ఛాన్స్ ను వృథా చేశాడు. మరోవైపు జితేష్.. శాంసన్ స్థానంలో జట్టులోకి వచ్చి 13 బంతుల్లోనే 22 పరుగులు చేసి చక్కటి క్యామియో ఆడాడు. సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో మెడ గాయానికి గురైన శుభ్‌మన్ గిల్ నెల రోజుల తర్వాత మళ్లీ జట్టులోకి వచ్చాడు. గత ఐపీఎల్ నుంచి నాన్ స్టాప్‌గా క్రికెట్ ఆడుతుండటంతో అతని వర్క్‌లోడ్‌ను కూడా నిశితంగా గమనించనున్నారు. అయితే వరల్డ్ కప్‌కు ముందు గిల్‌కు ఇది మంచి ప్రిపరేషన్ టోర్నీగా మారనుంది. గత 33 మ్యాచ్‌ల్లో 837 రన్స్?చేసిన అతను ఈ సిరీస్‌లో ఫామ్‌లోకి వస్తే వరల్డ్ కప్‌లో ఇండియాకు తిరుగుండదు. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేయనున్నాడు. ఆసీస్ టూర్‌లో దుమ్మురేపిన అభిషేక్ కూడా మంచి ఫామ్‌లో ఉండటం కలిసొచ్చే అంశం. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ 304 రన్స్ చేశాడు. ఆసియా కప్‌లో కాలిపిక్క గాయానికి గురైన హార్దిక్ పాండ్యా కూడా ముస్తాక్ అలీలో సత్తా చాటాడు. పాండ్యా రాకతో బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ సమతుల్యత వచ్చింది. అయితే కెప్టెన్ సూర్యకుమార్ ఫామ్‌పైనే కొద్దిగా సందిగ్ధత నెలకొంది. టీ20 కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్న తర్వాత 15 ఇన్నింగ్స్‌ల్లో 184 రన్స్ మాత్రమే చేశాడు. గత 20 మ్యాచ్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. వికెట్ కీపర్‌గా శాంసన్, జితేశ్ మధ్య పోటీ నెలకొంది. బౌలింగ్‌లో ఇండియాకు పెద్దగా ఇబ్బందుల్లేవు.



సారీ గ్లామ్ నుండి మ్యూజిక్ వీడియోల వరకు ఈషా గుప్తా ఆకర్షణీయమైన శైలి

# సౌత్ లో సరే? నార్త్ సంగతేంటి?



సూర్య కోలీవుడ్ సహా టాలీవుడ్ లో ఓ పెద్ద స్టార్. నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరైన నటుడు. కోలీవుడ్ తరహాలోనే టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతగానో అభిమానిస్తారు. ఓ తెలుగు స్టార్ లాగే సూర్యని భావిస్తున్నారు. సూర్య సోదరుడు కార్తీని కూడా అంతే అభిమానిస్తుంటారు. తెలుగ అభిమానులకు భాష, ప్రాంతంతో సంబంధం లేదు. నచ్చాడంటే గుండెల్లో పెట్టుకుంటారు. అదే తెలుగు ప్రేకు లను మిగతా భాషల అభిమానుల నుంచి వేరు చేస్తుంది. అందుకే తెలుగు లో సక్సెస్ అయిన ప్రతీ నటుడు ఇక్కడ అభిమానులంటే? ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. తాజాగా సూర్య మాలీవుడ్ లో కూడా ఎంటర్ అయిన సంగతి తెలిసిందే.

**తొలి ప్రయత్నం వైఫల్యంతో:**
జీతూ మాధవన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. తెలుగులో కూడా వెంకీ అట్లూరి సినిమాతో లాంచ్ అవుతున్నాడు. రెండు భాషల్లోనూ ఒకేసారి లాంచ్ అవ్వడం విశేషమే. ఇదంతా పక్కన బెడితే? సూర్య బాలీవుడ్ ఎంట్రీ ఎప్పుడు ఉంటుంది? అన్నది ఆసక్తికరం. ఇప్పటి వరకూ సూర్య హిందీ సినిమా ఆలోచన చేయలేదు. ధనుష్ లాంటి స్టార్ కోలీవుడ్ తో పాటు బాలీవుడ్ ని దున్నేస్తున్నా? సూర్య మాత్రం ఇంకా సైలెంట్ గానే ఉన్నాడు. సౌత్ నుంచి చాలా మంది నటులు పాన్ ఇండియా మార్కెట్ టార్గెట్ దిశగా అడుగులు వేస్తున్నా? సూర్య మొదటి ప్రయత్నం %-%కంగువ%-% ఫెయిలవ్వడంతో కామ్ అయ్యాడు.

**ఈ మౌనం ఇంకెంత కాలం:**
కానీ ఈ మౌనం ఎంత కాలం. హీరోల మార్కెట్ ఫరిది అంతకంతకు విస్తరిస్తోన్న సమయమిది. చరణ్, బన్నీ, ఎన్టీఆర్, ప్రభాస్ లాంటి స్టార్లు ఇప్పటికే ఇండియాని దున్నేస్తున్నారు. విదేశాల్లోనూ సత్తా చాటుతున్నారు. కానీ సూర్య లాంటి ప్రతిభావంతుడు ఇంకా కోలీవుడ్ కే పరిమితమై పని చేయడం అభిమానుల్ని కలవర పెడుతుంది. మరి అభిమానుల కోరిక మేరకు సూర్య ఆ దిశగా ఆలోచన చేస్తాడా? అన్నది చూడాలి. ఇప్పటికే సూర్య కుటుంబంతో ముంబైకి షిఫ్ట్ అయిన సంగతి తెలిసిందే. చెన్నై ను వీడి మూడేళ్లు అవుతుంది. సూర్య సతీమణి జ్యోతిక కూడా బాలీవుడ్ లో సినిమాలు చేస్తున్నారు. సౌత్ పరిశ్రమ కంటే హిందీ పరిశ్రమలోనే మంచి గుర్తింపు దక్కుతుందని భావిస్తున్నారు. మరి భార్య వైపు నుంచి ఇంత పాజిటివిటీని చూసి సూర్య ఎందుకు హిందీ మార్కెట్ పై దృష్టి పెట్టలేదు అన్నది ఆలోచించాల్సిన విషయమే. ఇప్పటికే సూర్య నటించిన కొన్ని సినిమాలు బాలీవుడ్ లో రీమేక్ అయిన సంగతి తెలిసిందే.



జియా శంకర్ డ్రెస్‌లు స్టైలిష్ లక్ష్యాన్ని నిర్దేశించాయి

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secunderabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965